నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

శనివారం | ఫిబ్రవరి 1, 2025 | www.navatelangana.com

15 నుంచి 18 వరకు
మన్యంకొండలో పద్యనాటక ప్రదర్శనలు

- పద్యనాటక ప్రదర్శలను ఘనంగా నిర్వహిద్దాం
- శ్రీమిత్ర కళానాట్యమండలి అధ్యక్షులు మనోహర్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మన్యకొండ క్షేత్రంలో నిర్వహించనున్న పద్యనాటక ప్రదర్శనలు ఘనంగా నిర్వహిద్దామని శ్రీమిత్రకళనాట్య మండలి అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వి.మనోహర్ రెడ్డి అన్నారు. మన్యంకొండ శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీమిత్ర కళానాట్యమండలి ఆధ్వర్యంలో దేవాలయం ప్రాంగణంలో ఈనెల 15వ తేదీ నుంచి 18 వరకు నిర్వహించనున్న పద్యనాటక ప్రదర్శనల పోస్టర్లను శుక్రవారం తన నివాస గృహంలో మనోహర్ రెడ్డి తదితరులు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పద్యనాటక ప్రదర్శ నలను భక్తులు తిలకించాలని ఆయన కోరారు. శ్రీమిత్ర కళానాట్య మండలి ప్రధాన కార్యదర్శి వి. నారాయణ మాట్లాడుతూ గత పదేళ్ల నుంచి మన్యంకొండ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని తమ సంస్థ ఆధ్వర్యంలో పద్యనాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు 15న శాస్త్రీయ నృత్య ప్రదర్శన, మయసభ దుర్యోధన ఏకపాత్రాభినయం, శ్రీరామాంజనేయ యుద్ధ ఘట్టం, శ్రీకృష్ణ రాయబారం పూర్తినాటకం, 16న శ్రీరామాంజనేయ యుద్ధ సీను, అశ్వత్థామ పద్యనాటకం, శ్రీకృష్ణరాయబారం, 17న శ్రీకృష్ణాంజనేయ యుద్ధ ఘట్టం, మయసభ దుర్యోధన, 18న అన్నమయ్య సంకీర్తనాలహరి, భజనలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో స్వరలహరి కల్చరల్ అకాడమీ అధ్యక్షులు నాయిని భాగన్నగౌడ్, డీకే ఆంజనేయులు, సలీం, నర్సింలు, భాస్కరాచారి,రాజు, దత్తాత్రేయచారి, రామకృష్ణ, కృష్ణయ్య సత్తయ్య, సుధాకరాచారి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధిలో భాగస్వామినవుతా

- జేకే ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ చారి

నవతెలంగాణ- నవాబ్ పేట

గ్రామ అభివృద్ధిలో భాగస్వామి అవుతానని జెకె ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ చారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ వెనుక భాగం లో ఉన్న కాలనీలో తాగునీటి సమస్య ఉందని పైపులైన్ లీకేజీ ఏర్పడంతో తమ కాలనీలో నీటి ఎద్దడి ఏర్పడిందని తన దృష్టికి వచ్చిన వెంటనే మరమ్మత్తులు చేపట్టి ఆ కాలనీకి పైప్లైన్ మరమ్మతులు చేయించి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా సమస్య తీర్చడం జరిగిందని అన్నారు .గ్రామంలో ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి వెనకడుగు వేయకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు .జెకె ట్రస్ట్ ప్రజా సమస్యల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నాడు ట్రస్ట్ సభ్యులు పుట్టి ఆంజనేయులు బంటు బాను తదితరులు ఉన్నారు.

తాగునీటి సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురండి.

- ఎంపీడీవో జయరాం నాయక్.

నవతెలంగాణ-నవాబ్‌పేట..

మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు తమ కాలనీలలో తాగునీటి సమస్యలు ఉంటే సంబంధించిన గ్రామ మండల అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో జయరాం నాయక్ సూచించారు. నేటి నుంచి పదవ తేదీ వరకు సంబంధించిన గ్రామాల ప్రజలు తమ పంచాయతీ కార్యదర్శిలు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకొస్తే సంబంధించిన అధికారులను పంపి తాగునీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన సూచించారు. ఈ పది రోజులపాటు సంబంధించిన అధికారులు మీ మీ గ్రామాలలో పర్యటించి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతారని అన్నారు.

మన్యం కొండ బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మన్యం కొండ దేవస్థానం పాలక మండలి చైర్మన్ ,సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నివాసంలో కలిసి మన్యం కొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మో త్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి, బ్రహ్మోత్సవాలకు వచ్చే తేదిని ఎమ్మెల్యేతో సంప్రదించి త్వరలో ఖరారు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే శ్రీ అనిరుధ్ రెడ్డి, మన్యం కొండ దేవస్థానం పాలకమండలి చైర్మన్ అలహరి మధుసూదన్ చారి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశ్‌పాండే ఫౌండేషన్ సేవలు విస్తరించాలి : సీఎం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

దేశ్ పాండే ఫౌండేషన్ సేవలు జిల్లాలో విస్తరింప చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. శుక్రవారం మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి దేశ్‌పాండే ఫౌండేషన్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి నివాసములు నిర్వహించారు. మహబూబ్ నగర్ లోని ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ కళాశాలను, ఎంవిఎస్ ఆర్ట్స్ సైన్స్ కళాశాల ను దత్తత తీసుకోవాలని చేశారు.సీఎం సూచన మేరకు ఫిబ్రవరి 6 నుంచి 8వ తేది వరకు హుబ్లీ లో జరిగే కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నీ ఫౌండేషన్ దేశ్‌పాండే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు గురు రాజ్ దేశ్‌పాండే జయశ్రీ దేశ్‌పాండే దేశ్‌పాండే స్టార్ టాప్స్ రాజు రెడ్డి ప్రతినిధి జి అనిల్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో పెండింగ్ పనులను పూర్తి చేయాలి

నవతెలంగాణ-మిడ్జిల్

ప్రభుత్వ పాఠశాలలో ఆన్‌లైన్‌లో ఉన్న పెండింగ్ పనులను ఉపాధ్యాయులు వెంటనే పూర్తి చేయాలని, విద్యార్థులకు అర్థమయ్య రీతిలో విద్యను అందించాలని మండల విద్యాధికారి సుధాకర్ ఉపాధ్యాయులకు చెప్పారు.శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవనంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు, అపార,అపేసి ఆన్‌లైన్ పెండింగ్ పనులపై ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో మండల కాంప్లెక్స్ హెచ్ఎం సరస్వతి, మీద పాఠశాల ఉపాధ్యాయులు, నర్సింలు కృష్ణా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆపదొస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది.

- డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి

నవతెలంగాణ -నవాబ్‌పేట

పేద ప్రజలకు ఆపదొస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని డీసీసీ మాజీ అధికార ప్రతినిధి దుశ్యంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కాకర్జాల గ్రామానికి చెందిన అబ్దుల్ బారి అనారోగ్యానికి గురైన సందర్భంగా తాను పేదరికం కావడంతో ఆసుపత్రి ఖర్చులకు భరించలేక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని సంప్రదించిన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల రూపాయల చెక్కును మంజూరు చేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారని అన్నారు.అదేవిధంగా కొల్లూరు గ్రామానికి చెందిన కుమ్మరి భాస్కర్ అనారోగ్య సమస్య వలన ఆపరేషన్ చేయించుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 60,000 రూపాయలు మంజూరు చేయించారని చెక్కును భాస్కర్ భార్యకు దుష్యంత్ రెడ్డి చేతులమీదుగా ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ రఘువీరా శర్మ వాసు యాదవ్ యువత అధ్యక్షుడు నీలకంఠం నవాజ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ ,హమీద్, మహేక్ మైనోద్దీన్ ఖాజా మైనోద్దీన్, రవిందర్ రెడ్డి, బంక వెంకటయ్య, బంక ఆంజనేయులు నర్సింహులు కొల్లి నర్సింహులు చిర్ప సత్యం శివకుమార్ రాజశేఖర్ అమరేష్ యండీ ఉమర్ రాము సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేసిన గద్దర్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



తన ఆటపాటలతో ప్రజలలో చైతన్యాన్ని రగిలించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ప్రజా కవి,ప్రజా గాయకుడు గద్దర్ అని జిల్లా పౌర సంబంధాల అధికారి పి.శ్రీనివాస్ అన్నారు శుక్రవారం ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను తెలంగాణ చౌరస్తా,రెడ్ క్రాస్ కార్యాల యం వద్ద జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి.శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్,రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ లు జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులతో కలిసి గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల ఆట పాటలతో గద్దర్ స్వయంగా పాడిన పాటలు, ఆయన పై కళాకారులు రచించిన పాటలు పాడుతూ ప్రజల్లో గద్దర్ యొక్క జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు అశోక చారి, విజయ్ కాంత్, జయ ప్రకాష్, ఉదయ్, ఫ్రాంక్లిన్, సంతోషమ్మ, పద్మ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆగిన టకి.. టకి

- పథకం ఏదైనా అసంపూర్ణమే
- 26న ఒకే రోజు రైతు భరోసా
- ఆ తర్వాత ఖాతాల్లోకి నిలిచిన డబ్బులు
- ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తేనే తిరిగి ఖాతాల్లోకి డబ్బులు
- ఆందోళనలో రైతులు

జనవరి 26 గణతంత్ర దినోత్సవం రాత్రి 12 దాటిన తర్వాత రైతులకు ఖాతాల్లో భరోసా నిధులు టకిటకీ మని పడతాయి.ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శలు చేస్తున్న టీఆర్ఎస్ నాయకుల నోర్లు మూతపడతాయంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం చంద్రవంచలో చేప్పారు. అయితే రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ,ఆత్మీయ భరోసా ప్రారంభం సందర్భంగా అన్న మాటలు ఇవి.రాత్రి 12 తర్వాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నియోజకవర్గంలోని మండల కేంద్రంలో ఒక గ్రామానికి భరోసా నిధులు పడి ఆగిపోయాయి. ఒక గ్రామంలో సైతం అర్హులైన ప్రతి ఒక్కరికీ భరోసా పడలేదని రైతులు తెలిపారు.



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు చేయడం లేదు. పథకం ఏదైనా అసంపూర్ణంగానే అమలు చేస్తున్నారు.ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప మిగతా ఐదు హామీలు అరకొరగానే అమలు జరుగుతున్నాయి. ఆర్టీసీ ప్రయాణం సైతం మహిళా ప్రయాణికులకు తలనొప్పిగా మారింది. ప్రయాణికుల సంఖ్య పెరగడంతో పాటు బస్సుల సంఖ్య పెంచకపోవడం వల్ల మహిళలు పురుష ప్రయాణికులు పడే బాధలు వర్ణనాతీతం. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పథకం ఏదైనా పాలకులు చిత్తశుద్ధితో అమలు చేయడం లేదు. రైతు భరోసా ఇవ్వడానికి ఆరు నెలలుగా కసరత్తు చేస్తున్నారు. ఎంత సాగు భూమి కలిగిన రైతులకు రైతు భరోసా ఇవ్వాలి ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ రైస్ మిల్లులు కొండలు, గుట్టలకు రైతు భరోసా ఇవ్వరాదని వందల ఎకరాల భూములు ఉన్న రైతులకు కాకుండా పరిమితి విధించాలని సర్వే చేశారు. గ్రామసభలు పెట్టారు.వారి అభిప్రాయాలు సేకరించారు. అనేక సమీక్ష సమావేశాలు పెట్టి ఒక నిర్ణయానికి వచ్చి జనవరి 26న భరోసా డబ్బులు ఖాతాలో వేస్తున్నామని ప్రకటించారు. అయితే వివిధ రాజకీయ పార్టీలు వ్యక్తం చేసిన అభిప్రాయాల మాదిరిగానే ఒకరోజు భరోసా డబ్బులు ఖాతాలో పడ్డాయి. ఆ తర్వాత నిలిచిపోయాయి. ఎప్పటిలోగా ఏ స్థానం కూడా చెప్పడం లేదు. అధికారులను అడిగితే మేము గ్రామ సభలు పెట్టి అభిప్రాయాలు సేకరించి యోగ్యమైన సాగు భూములను గుర్తించి నివేదికలు సిద్ధం చేశామంటున్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయని చెబుతున్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఐదు లక్షల 62,299 ఎకరాల సాగుభూమి ఉన్నది. ఇందులో 25 వేల. ఎకరాలకు పైగా సాగు యోగ్యం కానీ భూములు ఉన్నాయని గుర్తించారు. నారాయణపేట జిల్లాలో 4,64,440 ఉంటే అందులో 30 వేల ఎకరాలు సాగు యోగ్యం కాని భూములున్నాయి.గద్వాల జిల్లాలో 3,40,677 ఎకరాలు ఉంటే. పదిహేను వేల ఎకరాలు సాగు యోగ్యంకానివిగా గుర్తించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 2,35,250 సాగు భూమి ఉంటే 12000 ఎకరాలు సాగు యోగ్యం కాని భూము లను గుర్తించారు. నారాయణపేట జిల్లాలో రెండు లక్షల 35000 ఎకరాల సాగుభూమి ఉంటే 20,000 ఎకరాలు సాగు యోగ్యం కాని భూములను గుర్తించారు. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పడాల్సింది. రాష్ట్ర ప్రభుత్వం ఒకేరోజు రైతు భరోసా వేసి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి రైతుకు భరోసా అందజేయాలి



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఎకరాకు రైతు భరోసా అందజేయాలి. సర్వే చేసి సమీక్షలు చేసి రైతుబంధు ఎందుకు వేయడం లేదో పాలకులే చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ప్రకటించాలి.

లక్ష్మయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి,మహబూబ్‌నగర్

త్వరలోనే రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు పడతాయి

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోస పై నిర్దిష్ట ప్రకటన రాగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తాం రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. జనవరి 26 నాడు గుర్తించిన కొన్ని గ్రామాలలోనే రైతు భరోసా నిధులు పడ్డాయి. త్వరలోనే రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు పడతాయి.

వెంకటేశ్వర్లు, జేడీఏ మహబూబ్‌నగర్

దళారులకు కొమ్ముకాస్తున్న పాలక మండలి



- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింహులు
- వేరుశనగ పంటకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలి: తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏ రాములు



నవతెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు వేల సంఖ్యలో వస్తున్న వేరుశనగ రైతులకు కనీస ధర ఇవ్వకుండా ఇక్కడ వ్యాపారం చేస్తున్న వ్యాపారులు దళారులకు పాలకమండలి కొమ్ముకాస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింహులు ఆరోపించారు. శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డును సందర్శించి రైతులతో ముచ్చటించారు. రైతుల కష్టాలు పంట పెట్టుబడి మార్కెట్ యార్డులో జరుగుతున్న మోసాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉమ్మడి జిల్లాలోని రైతులతో పాటు పక్క రాష్ట్రాల రైతులు కూడా ఎంతో రాత్రులు పగులు అన్నగా కష్టపడి పండించిన వేరుశనగ పంటను మార్కెట్కు తీసుకొచ్చి లబోదిబోమంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రభుత్వ పాలకమండలి సభ్యులు, నాయకులు రైతులకు అండగా ఉండవలసింది పోయి వ్యాపారులు, ట్రేడర్స్,మధ్య దళారులతో కుమ్మకై ఒక్కసారిగా భారీగా ధరలు తగ్గించారని వారన్నారు. నాలుగు వేల రూపాయల నుండి 6000 మధ్య మాత్రమే ధరలు నిర్ణయించి రైతు లను ముంచుతున్నారని ఆరోపించారు. నాలుగు రోజుల క్రితం ఇక్కడ రైతులు ఆందోళన చేస్తే ధరపై 200 పెంచి ఇస్తామన్న చైర్మన్ మాటలు బుట్ట దాఖలు అయ్యాయని ఆరోపించారు. ఇప్పటికైనా ఇక్కడి పాలకులు ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని, వేరుశెనగ పంట పండించిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏ రాములు మాట్లాడుతూ మన ప్రభుత్వం రైతులు పండించే కొన్ని పంటలకు మద్దతు ధర నిర్ణయించినప్పటికీ ఎందుకు వేరుశెనగ పంటకు ధర నిర్ణయించలేదని ప్రశ్నించారు. ఇక్కడి వ్యాపా రులు రైతులను కనీసం మనుషులుగా గుర్తించడం లేదని ఘోరంగా వంచించి మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు.తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాతి అని చెప్పుకుంటుంది తప్ప ఆచరణలో ఎక్కడా కనిపిం చడం లేదన్నారు. ఇప్పటికైనా నెలరోజుల పాటు ఈ మార్కెట్ కు రైతులు వేరుశనగ పంట తీసుకు వస్తారని వారందరికీ తప్పక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మార్కెట్ కార్యదర్శి భాస్కర్ కు వినతి పత్రం ఇచ్చారు. రైతులకు మద్దతుగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య ప్రసంగించారు.

పల్స్ పోలియో సర్వే డబ్బులు వేయాలి

- డీఎంహెచ్ఓకు వినతి పత్రం అందజేత

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్



గతంలో చేసిన పల్స్ పోలియో సర్వే డబ్బులు, లెప్రసీ సర్వే డబ్బులు ఇస్తేనే మళ్లీ సర్వే చేస్తామని సిఐటీయూ జిల్లా కోశాధికారి బొల్లె చంద్రకాంత్, రాజకుమారు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా వైద్యశాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2022 సంవత్సరం నుండి లెప్రసీస్ సర్వే డబ్బులు వేయకుండానే మళ్లీ లెప్రసీ సర్వే చేయాలని అధికారులు అంటున్నారని తెలిపారు. ఇది సరైన పద్ధతి కాదని సిఐటియు నాయకులు ఆరోపించారు. తప్ప గతంలో సర్వే చేసిన తర్వాత డబ్బులు రాక గత మూడు సంవత్సరాల గడుతున్న ఇంకా ఇవ్వలేదని తెలిపారు. ఇదే విషయమై గతంలో ఆందోళన చేశామని, అధికారుల హామీ మేరకు విరమించుకున్నామని గుర్తుచేశారు. గతంలో చేసిన పల్స్ పోలియో సర్వే డబ్బులు కూడా వేయలేదని అన్నారు. కావున ఆశా వర్కర్లు బ్రతుకులు దినదిన గండంగా గడుస్తున్న ఈ తరుణంలో లెప్రోసిస్ సర్వే చేయండి అనడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం కూడా సర్వే డబ్బులు వేస్తేనే సర్వే చేయాలని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన భాగ్య యాదమ్మ, పద్మ ,సునీత, పుణ్యవతి, అమృత, సావిత్రి, నిర్మల, మా దేవి, అనిత ఉన్నారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి: ఎస్సై



నవతెలంగాణ-నవాబ్ పేట..

ప్రాణం చాలా విలువైనదని,ప్రజలు రహదారి రూల్స్ పాటించి హెల్మెట్ ధరించి వాహనాలు జాగ్రత్తగా నడిపి తమ ప్రాణాలను కాపాడుకోవాలని నవాబుపేట సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.విక్రమ్ సూచించారు.కొల్లూరు గేట్ దగ్గర షాద్ నగర్ పట్టణంలోని విజయ హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ చందూలాల్ రాథోడ్ సహకారంతో ఏర్పాటుచేసిన వేగనిరోధక భారీ గేట్లను రోడ్డు ఇరువైపులా ఏర్పాటు చేసి సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.విక్రమ్ ప్రారంభించారు.కొల్లూరు గ్రామ పెద్దలతో యువకులతో రోడ్డు ప్రమాదాల గురించి,ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు.ఆన్ లైన్ సైబర్ మోసగాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.ప్రతి గ్రామంలో కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,ఒక కెమెరా పదిమంది పోలీసుకు సమానమని వారు తెలిపారు.ప్రజలు బాధ్యతగా పోలీసులకు సహకరించాలని గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్,రాజన్న,ఉమ్మడి గ్రామాల పెద్దలు కృష్ణయ్యగౌడ్,లంబ వెంకటయ్య,సెవ్యా నాయక్,గోపాల్ గౌడ్,లింబ్యా నాయక్,సత్యనారాయణ గౌడ్,వెంకటయ్య,చెన్నయ్య,రమేష్ నాయక్,పోలీసు సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 3న రక్తదాన శిబిరం

- మాజీ జెడ్పి వైస్ చైర్మన్ యాదయ్య

నవతెలంగాణ- మిడ్జిల్



జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి ఫిబ్రవరి 3న నిర్వహిస్తున్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు జడ్చర్ల పట్టణంలో ప్రేమ్ రంగా గార్డెన్ లో మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంవీఎస్ ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు పాండు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రతి సంవత్సరం జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి అనల్ చందర్, సుధా బాల్ రెడ్డి, ,మాజీ ఎంపీపీ సుదర్శన్,మాజీ జడ్పీటీసీ శశిరేఖ బాలు,సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రణీల్ చందర్,,సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు జంగారెడ్డి,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,జైపాల్ రెడ్డి ,ఉప సర్పంచ్ల సంఘం మాజీ మండల అధ్యక్షుడు మతిన్, జిల్లా నాయకులు శ్రీనివాస్ గుప్తా యూత్ వింగ్ అధ్యక్షులు బంగారు,మండల నాయకులు ప్రతాప్ రెడ్డి, నారాయణ్ రెడ్డి, సుకుమార్,శ్రీనివాసులు,రఫిక్, మతిన్ భాస్కర్ నాయక్,లాలు నాయక్, వెంకట్ రెడ్డి,నర్సింహా వెంకటయ్య,గోపాల్ రెడ్డి, తిరుపతయ్య, మల్లయ్య, గంజి శేఖర్,గంజి కృష్ణ,కరుణాకర్‌రెడ్డి, ఆచారి,బుచ్చయ్య దేవరాజ్, వెంకటయ్య, భాస్కర్‌చారి,రవీంద్ర, సురేష్ కుమార్‌రవీందర్, నర్సింహా, వరుణ్, కృష్ణనాయక్, రవి, విజయనాక్, రాములు, లక్ష్మణ్. పవర్‌సాయిలు, రామకృష్ణ రెడ్డి శేఖర్ రెడ్డి,జైపాల్ రెడ్డి, మధు, జగన్ గౌడ్, పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ -హన్వాడ

మండల పరిధిలోని టంకర గ్రామంలో కమ్మరి గోవింద చారి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు హన్వాడ మాజీ ఎంపీపీ వడ్ల శేఖర్ ఆదేశానుసారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో 5500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన భౌతికాయానికి నివాళులర్పించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి సంఘం తరపున అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు వడ్ల బ్రహ్మయ్య చారి, రామకృష్ణ చారి, మండల అధ్యక్షుడు సత్తయ్య చారి, ప్రధాన కార్యదర్శి కమ్మరి వెంకటేష్ చారి, కార్యనిర్వాహక అధ్యక్షులు వడ్ల శ్రీహరి చారి, జంగయ్య చారి, అంజనేయులు చారి, వడ్ల ప్రకాష్ చారి, విష్ణు చారి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ బేస్ లైన్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి.

- జిల్లా సెక్టోరియల్ అధికారి,ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్

నవతెలంగాణ- నవాబ్‌పేట

విద్యార్థుల ఎఫ్ఎల్ఎన్ బేస్ లైన్ వివరాలను, ఎల్ఐపి వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని జిల్లా సెక్టోరియల్ అధికారి ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రం లోని విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు ప్రైమరీ లెవెల్ స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ లో హాజ రయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు.అదేవిధంగా అర్థమయ్యే రీతిలో మెలకువలను పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ నాగ్య నాయక్ ,కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు దశరథ్ నాయక్, సల్వా చారి, ఆర్పీ లు, సీఆర్పీలు, జనార్ధన్ ,గోపాల్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

- డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి

నవతెలంగాణ- నవాబుపేట

గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృషి ఎంతో చేస్తున్నారని గ్రామాలలో సీసీ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థకు పలు రకాల ప్రభుత్వ భవనాలకు నిధులు కేటాయిస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో సాగేందుకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృషి చాలా ఉందని డిసిసి మాజీ అధికార ప్రతినిధి దుశాంత్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని కామారం పోమాల కేశవరావుపల్లి గ్రామాలలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శంకుస్థాపనలు చేశారు వచ్చే నాలుగు ఏళ్లలో గ్రామాలకు మరెన్నో నిధులు కేటాయిస్తూ గ్రామాల అభివృద్ధికి ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి తోడ్పాటును అందిస్తారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్ని హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు వచ్చే నాలుగేళ్లలో మరెన్నో సంక్షేమ పథకాలు అమలుచేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామచంద్రయ్య మార్కెట్ యార్డ్ చైర్మన్ హర లింగం ముదిరాజ్ జిల్లా మాజీ యువత అధ్యక్షుడు వాసు యాదవ్ సీనియర్ నాయకులు రఘువీర్ శర్మ నవాజ్ రెడ్డి యువత అధ్యక్షులు నీలకంఠం వెంకటేష్ గౌడ్ వాహిద్ మహేక్ మైనుద్దీన్ కాజా మైనుద్దీన్ అమరేష్ రాజశేఖర్ రవీందర్ రెడ్డి కొల్లి నర్సింలు బంక వెంకటయ్య బంక ఆంజనేయులు సత్యం శివకుమార్ రాము శ్రీనివాస్ యాదవ్ ఉమర్ సంతోష్ కుమార్ సురేష్ మాదవులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీజీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- మిడ్జిల్

తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం 2025 డైరీ క్యాలెండర్ ను, మండల విద్యా అధికారి సుధాకర్, కాంప్లెక్స్ హెచ్ఎం సరస్వతి, చేతుల మీదుగా శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనలోమండల అధ్యక్షులు కృష్ణ నాయకతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన ఉపా ధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు తారాసింగ్ మాట్లాడుతూ, గిరిజన తండాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. గిరిజన ఉపాధ్యాయులు కూడా లంబాడీల విద్యార్థుల చదువు బలోపేతానికి కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు నర్సింలు,మండల అధ్యక్షులు కృష్ణానాయక్ ప్రధాన కార్యదర్శి కోటియానాయక్ తారా సింగ్, శంకర్ నాయక్, హర్యానాయక్ ,లలిత, గోపాల్ నాయక్, ప్రభావతి, ప్రియాంక, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శనివారం | ఫిబ్రవరి 1. 2025 | www.navatelangana.com

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ- వీపనగండ్ల
మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ను ఆన్లైన్లో నిర్వహించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల నుంచి, ఒక్కొక్క పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు చొప్పున హాజరయ్యారు. మండల స్థాయిలో నిర్వహించిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో వీపనగండ్ల జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మనోజ్ ప్రథమ అశోక్, శిరీష లకు ద్వితీయ స్థానం ప్రతిభ కనబడుచారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ బహుమతులు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు మహేశ్వర్ ,మోహన్ ,రఘు తదితరులు పాల్గొన్నారు

శుభకార్యాలలో ఎమ్మెల్యే మెగా రెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు
పెబ్బేరు మండల పరిధిలోని తోమాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు చంటి ఇంట్లో శుభకార్యానికి వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి హాజరయ్యారు చంటి కూతుర్లు, కుమారుడు చందనమ్మ నైనిక గౌతమ్ ల పుట్టుచీర పుట్టుపంచ కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఇంట్లో శుభకార్యానికి ఎమ్మెల్యే రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాలకృష్ణకు పద్మభూషణ్ అభినందనీయం



నవతెలంగాణ-ఆత్మకూరు
ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం మక్తల్ నియోజకవర్గం బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించడం, డాకు మహారాజ చిత్రం విజయం సాధించినందుకు గాను నందమూరి బాలకృష్ణ అభిమానులు మిఠాయిలు పంచుకుని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలదండ వేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు దయాకర్ రెడ్డి కుమారుడు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, ఉమ్మడి మహబూబ్నగర్ బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు ఆర్ బాలప్ప, ఎస్టిడి శ్రీనివాసులు, జూరాల తిరుపతయ్య గౌడ్, మేడపల్లి బాలకృష్ణారెడ్డి, ఈ రవికుమార్, దస్తగిరి, బాలరాజు, రవి ,లచ్చన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గద్దర్ జయంతి



నవతెలంగాణ- ఆత్మకూరు
గద్దర్ ఆట పాటల ద్వారా ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77 జయంతి ఆత్మకూర్ మండలం గాంధీ చౌక్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఆయన చేసిన త్యాగాన్ని గుర్తు చేస్తూ. మీలాంటి విప్లవ పాటలు పాడే కళాకారులు పుట్టుక రావాలని మీరు చేసిన త్యాగం వల్ల ఈ తెలంగాణ రాష్ట్రంలో ఆట పాటల ద్వారా. కళాకారులు గజ్జ కట్టి పాట పాడడం వలన ప్రజలంతా పోరాటాలకు దిగి తెలంగాణనుసాధించారు ఈ భారత్‌దేశంలో కూడు గుడ్డలేని ప్రజల జీవితాలను. బాగుండాలని, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పేద ప్రజల జీవితాలతో .చెలగాటం ఆడకూడదుఅని. ఎన్నో పాటలు పాడిన మహనీయుడు గద్దర్.అనే ఆయనను గుర్తు చేస్తూ వాళ్ళ చిత్రపటానికి పూలు తో సత్కరించారు. ఈ సమావేశానికి సీపీఐ ఆత్మకూరు మండల కార్యదర్శి రాబర్ట్ అధ్యక్షత వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జిల్లా నాయకులు మోష.నరసింహ శెట్టి, లక్ష్మీనారాయణ శెట్టి, భీమన్న, జూరాల బాలకృష్ణ., ఆత్మకూర్ లింగన్న ఇస్మాయిల్ యువజన సంఘం నాయకులు. ఏఐటీయూసీ నాయకులు భరత్, ప్రజా సంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం ఎస్ రాజు, మధ్యాహ్నం భోజనం నాయకులు.ప్రసాద్, ఆటో వర్కర్స్. శివరాములు. మహిళా సంఘాల వారు పాల్గొన్నారు.

పెబ్బేరు చౌడమ్మను దర్శించుకున్న రాచాల

నవతెలంగాణ- పెబ్బేరు



వనపర్తి జిల్లా పెబ్బేరులో కొలువు దీరిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగు తున్నాయి.స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ శుక్రవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ పూజారులు రాచాలకు శాలువా కప్పి పూలమాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్, నాయకులు ఎబిజె సత్యం సాగర్, సంపత్ కుమార్, బత్తుల జితేందర్, రాఘవేందర్ గౌడ్, మహేందర్ నాయుడు, దేవర శివ, గౌతమ్ శంకర్, శివకుమార్ యాదవ్ పాల్గొన్నారు

శ్రీ చౌడేశ్వరి దేవత దర్శనం చేసుకున్న సింగిరెడ్డి వాసంతి
పెబ్బేరు చౌడేశ్వరి జాతర సందర్భంగా నాయకుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి.వాసంతి చౌడేశ్వరి దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు వాసంతి ని సాదరంగా ఆహ్వానించి అమ్మవారి శేషవస్త్రం బహూకరించిన సన్మానిం చారు. వాసంతి వెంట మండల,పట్టణ అధ్యక్షులు వనం.రాములు, దిలీప్ రెడ్డి మాజీ కౌన్సిలర్ పార్వతీ మహేందర్ గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మేకల ఎల్లయ్య, సంబు రాము కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో డిఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- వనపర్తి



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు, ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్ర రావు జిల్లా ఆస్పత్రిలోని ఎన్సిడి క్లినిక్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్లినిక్ కు వచ్చిన పేషంట్ల వివరాలను ఆన్లైన్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. రోగులకు సరైన మందులు నెలకు సరిపడా ఇవ్వాలని, వారికి పౌష్టికాహారము వ్యాయామము పట్ల అవగాహన కలిగించాలని అక్కడి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు డాక్టర్ వంశీకృష్ణ, మహేశ్వర చారి, శ్రీనివాస్ కొండ పాల్గొన్నారు.

నేటి నుంచి పది విద్యార్థులకు అల్పాహారం

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యంతో విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు మెడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి మార్చి 21 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా ఉదయం పాఠశాల సమయానికి ఒక గంట సాయంత్రం పాఠశాల సమయం మరో గంట పాటు ఉపాధ్యా యులు సబ్జెక్టులవారిగా ప్రత్యేకతలను నిర్వహి స్తున్నారు. ఉదయం 8 గంటలకు పాఠశాలకు వచ్చిన విద్యార్థులు సాయంత్రం ఐదున్నర గంటల వరకు ఉండడం జరుగుతుంది తరగతులకు హాజ రయ్యే విద్యార్థులకు ఈవినింగ్ స్నాక్స్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది నేటి నుంచి పాఠశాలలో ఏర్పాటు చేసేందుకు నిధులు విడుదల చేసి విద్యాశాఖ డైరెక్టర్ డిఈఓలకు, ఎంఈఓ లకు ఆదేశాలు జారీ చేశారు.

- వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి
- మార్చి 21 నుంచి వార్షిక పరీక్షలు



నవతెలంగాణ -వీపనగండ్ల
వనపర్తి జిల్లాలో 3013 పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నారు. వీరికి 17,17,41 0 లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు అధికారులు చెప్తున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఒక రకం చొప్పున వారంలో ఆరు రోజులు ఆరు రకాల స్నాక్స్ ఇచ్చే అవకాశం కల్పించారు ఉడకబెట్టిన పెసర్లు శన గలు, పల్లి పట్టీలు, బొబ్బర్లు మిల్లెట్ బిస్కెట్స్, ఉల్లిగడ్డ పకోడీ అందించాలని నిర్ణయించారు పదవ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి మార్చి 20 వరకు అమలు చేయనున్నట్లు ఒక్కొక్క విద్యార్థికి 15 రూపాయలు చొప్పున ఖర్చు చేస్తున్నట్లు విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు చేయడం జరిగిందని అధికారులు పేర్కొంటున్నారు, నిధులు పాఠశాల కమిటీ అకౌంట్లో జమ కానున్నట్లు తెలిసింది. గత 15 రోజుల క్రితం నవతెలంగాణ దినపత్రికలో అల్పాహారం కోసం విద్యార్థులు ఎదురు చూపులు అనే శీర్షిక ప్రశ్నించడం జరిగింది.

స్నాక్స్ ఏర్పాటు చేయడం సంతోషం



నేను ప్రతిరోజు మా గ్రామం నుంచి తూముకుంటకు ఎనిమిది గంటలకు ఉదయం తినకుండానే రావడం జరుగుతుంది. ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులకు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం స్నాక్స్ ఏర్పాటు చేయడం సంతోషకం గా ఉంది.
తరుణ్ నాగర్ల బండ తండ గ్రామం

అల్పాహారం ఏర్పాటు : ఎంఈఓ నరసింహ



వీపనగండ్ల మండలంలో ప్రభుత్వ పాఠశా లలో 141 పదవ తరగతి విద్యార్థులకు ఉదయం,సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులకు ప్రభు త్వం అల్పాహారం కోసం వనపర్తి జిల్లాలో 30 13 మంది విద్యార్థు లకు 17, 17,410 మంజూర య్యాయి. ఒక్కొక్క విద్యార్థికి 15 రూపాయలు ఖర్చుపెట్టి స్నాక్స్ అందిం చేందుకు ఆదేశాలు జారీ చేశారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్



నవ తెలంగాణ వీపనగండ్ల
విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు వనపర్తి జిల్లా కేంద్రంలో దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ హాస్టల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం రోజు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పట్టుదల ఉంటే సాధించలేమని ,దృఢ సంకల్పంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ సబ్జెక్టులలో నిష్ణతులైన అధ్యాపకులచే తక్కువ సమయ పాలన పాటించి, పరీక్షల్లో ఎలా చదవాలో, మంచి ర్యాంకు ఎలా సాధించాలో, పరీక్షలు అంటే ఎలా భయం పోగొట్టాలో విషయాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి మల్లికార్జున్, బీసీ అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి, కొప్పునూరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ రవీందర్ రెడ్డి, ఆయా హాస్టల్ల వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదానికి కారకుడైన వ్యక్తికి జైలు జరిమానా.

- వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు.

నవతెలంగాణ -ఆత్మకూరు



రోడ్డు ప్రమాదం కేసు ఋజువై నందున నేరస్తునికి ఒక సంవత్సరం ఆరు నెలలు (18) నెలలు జైలు శిక్షతో పాటు1,500/- రూ. జరిమానా విధించిన వనపర్తి జిల్లా గౌరవ ఆత్మకూర్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి వై, జానకి మేడం శుక్రవారం తీర్పు ఇవ్వడం జరిగిందని వనపర్తి డిఎస్పీ శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు.
కేసు యొక్క వివరాలు: ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పిర్యాధి ముడవత్ రాజారాంసింగ్ తండ్రి మాణిక్‌సింగ్, వయస్సు:45 సంవత్సరాలు, కులం,: లంబాడా, కుల వృత్తి గ్రామం టి డి గుట్ట మహబూబ్‌నగర్, తన కుమారుడు ఎం,హరిప్రకాష్ స్నేహితుడు గంగరాజు రాఘవేందర్ 15 ఆగస్టు.2016న ఉదయం 9.30 గంటలకు ఫిర్యాదుదారుడి కుమారుడు ఎం. హరిప్రకాష్ మరియు గంగరాజు రాఘవేందర్ కలిసి కృష్ణ పుష్కరాలకు సంబంధించి మహబూబ్ నగర్ నుండి జూరాల డ్యాంకు నం.-0002 అనే బైక్ పై వెళుతున్నారని, అదే సమయంలో ఆత్మకూర్ గ్రామం సరిహద్దులో ట్యాంక్ బండ్ ఆత్మకూర్ వైపు నుండి కొత్తకోట వైపుకు ఎదురుగా వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ బేరింగ్ నెం.-0354 అనే ట్రాక్టర్‌ను దాని డ్రైవరు ఎం. నగేష్ తండ్రి ఎం, వడ్డే నవరప్పా అతివేగంగా అజాగ్రత్తగా బైకు నడుపుతున్నాడని, కుమారుడు హరిప్రకాష్ బిపి రోడ్డుపై పడి అతని కొడుకు తలకు గాయమై చనిపోయాడు . వెనక కూర్చున్న రాఘవేందర్ కు కూడా స్వల్ప కు గాయ లైనవి ప్రస్తుత ఎస్సై, నరేందర్ ఆదేశాల మేరకు కోర్టు డ్యూటీ ఆఫీసర్ రాజేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ అరుణోదయ కుమర్ కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున శుక్రవారం గౌరవ ఆత్మకూర్ జఫ్సీమ్ న్యాయమూర్తి వై, జానకి మేడం తీర్పు వెలువరించడం జరిగిందని వనపర్తి డిఎస్పీ శ్రీ వెంకటేశ్వరావు తెలిపారు. ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ను డిఎస్పీ గారు అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని డిఎస్పీ తెలిపారు. పోలిసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయనిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.

వృద్ధుల చట్టాలపై అవగాహన



నవతెలంగాణ- వనపర్తి రూరల్
వృద్ధుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించి, తగిన న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007 సహా అనేక చట్టాలు ఉన్నాయన్నారు. .వృద్ధులకు అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు .ఈ చట్టం ద్వారా వృద్ధులకు తగిన న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. వృద్ధాప్యంలో ఉన్నటువంటి తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉంటుందన్నారు. వారిని చూసుకోవాల్సిన బాధ్యత వారి పిల్లలకు ఉంటుందని ఆయన అన్నారు .వృద్ధులకు ఏమైనా సమస్యలు వస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14567 సంప్రదించాలని ఆయన సూచించారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ ల లో ఎంతమంది వృద్ధులు ఉన్నారని వివరాలను తెలపాలని, ఆయన సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలలో మున్సిపాలిటీలలో సీనియర్ సిటిజన్ యాక్టివిటీ కమిటీలను ఏర్పాటు చేసి నెలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా వారి సమస్యలపై చర్చించేందుకు అవకాశం ఉంటుందన్నారు. వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే వారు నేరుగా ఆర్డీవోను సంప్రదించాలన్నారు. వృద్ధుల నుంచి దరఖాస్తులను స్వీకరించి అనంతరం 90 రోజుల వ్యవధిలో పిల్లలకు నోటీసులు పంపాలని ఆయన ఆదేశించారు. ట్రిబ్యునల్ ఉత్తర్వులు పాటించని వారిపై జరిమానా లేదా జైలు శిక్ష ఉంటుందని ఆయన అన్నారు వనపర్తి జిల్లాలో రెండు అప్పుల దరఖాస్తులు రావడం జరిగిందని, అందులో ఒక దరఖాస్తు పైన ఆర్డర్ వచ్చిందని మరొక దానిపై హైకోర్టు స్టే ఉందన్నారు. ఈ సమావేశానికి సీనియర్ సిటిజన్స్ తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తామని, వృద్ధులకు సహకరిస్తామని ఆయన అన్నారు. వనపర్తిలో నడుపుతున్నటువంటి వృద్ధాశ్రమానికి సంబంధించి నా వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 60 ఏళ్ల పైబడిన వారికి సీనియర్ సిటిజన్ కార్డుల మంజూరు పైన జిల్లా సంక్షేమ అధికారికి సూచనలు చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ. వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే ట్రిబ్యునల్ ను సంప్రదించవచ్చునని , టోల్ ఫ్రీ నెంబర్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని ఆయన అన్నారు.ఈ సమావేశంలోడిఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి,ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ఎండిఓ అధ్యక్షులు నాగేంద్ర స్వామి, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ది రైతు పక్షపాత ప్రభుత్వం

- బండలాగుడు పోటీలతో రైతులకు నూతన ఉత్సాహం
- సీనియర్ విభాగం పశు బల ప్రదర్శన పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ- పెబ్బేరు
కాంగ్రెస్ ది రైతు పక్షపాత ప్రభుత్వమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో శ్రీ చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాల సందర్భంగా రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర అఖిలభారత పశు బల ప్రదర్శన సీనియర్ విభాగం బండ లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ రైతు పక్షపాత ప్రభుత్వంగా పనిచేస్తుంది అన్నారు. పశువు బల ప్రదర్శన పోటీలతో రైతులకు నూతన ఉత్సాహం వస్తుందని ఇంత పెద్ద ఎత్తున పోటీలను రైతులు తిలకించడం సంతోషదాయకం అన్నారు. పోటీల సందర్భంగా తనవంతుగా రెండు లక్షల ఇరవై వేలు విరాళం అందించానన్నారు. రైతు సంఘం వారికి, ఎద్దుల నిర్వాహకులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.
చౌడేశ్వరి దేవి ఆశీస్సులు ప్రజలపై ఉంటాయి
పెబ్బేరులోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉంటాయని ఎమ్మెల్యే మెగా రెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ చైర్పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడు, మోతే రాములు, నరసింహనాయుడు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, నాయకులు సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రవీందర్ నాయుడు, రామ్ రెడ్డి, శివకుమార్, లక్ష్మణ్ నాయుడు, సత్యనారాయణ, కే వెంకటయ్య గౌడ్, వినయ్, గంధం సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



యువత అధ్వర్యంలో రోడ్డు మరమ్మత్తులు

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామ ఎర్రగట్టు నుండి అజ్జకొల్లు వరకు దాదాపు 5 కిలోమీటర్ల రోడ్డు గుంతలు పడి అస్త వ్యస్తంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు గ్రామ యువకులు తెలిపారు. శుక్రవారం అజ్జకోలు యువకుల ఆధ్వర్యంలో జేసిబి అరుణ్, బాలకృష్ణ,షేక్ అశోక్,వెల్డింగ్ వెంకటేష్, కావలి భాను, ఎన్మూర్, చెన్నారెడ్డి ట్రాక్టర్ల సహకారంతో రోడ్డుపై గుంతలకు మట్టి వేసి మరమ్మత్తులు చేశారు. ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని రోడ్డు మరమ్మత్తులు చేసిన యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.కార్యక్రమంలో కావలి అశోక్ కుమార్, మహేష్, లక్ష్మణ్, కుర్వ విష్ణు, రాజు, దేవేందర్, నాగరాజు, బాలరాజు, పాతమల్లి బాలకృష్ణ, శివ, జానకి రామ్, మొగిలి, తుంపల్లి కురుమూర్తి,జాని, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్
వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వనపర్తి డిటిఓ మానస అన్నారు . నెల రోజులపాటు నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం నాడు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల గ్రౌండ్ నుండి ప్ పాలిటెక్నిక్ కళాశాల వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డిటిఓ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని సీటు బెల్టు తప్పకుండా పెట్టుకోవాలని, మద్యం తాగి వాహనాలను నడపరాదని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, మలుపులు ఉన్నచోట చూసుకోకుండా అతివేగంగా వాహనాలను నడపరాదని తద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు గురై వారి ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా కుటుంబ సభ్యులకు కష్టాలను బాధలను మిగిల్చిపోతారని ఆమె అన్నారు.
అందువలన అందరు కూడా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆమె కోరారు, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిని, లైసెన్సు, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ లేకుండా నడిపేటటువంటి వాహనాలను గుర్తించి జరిమాణాలు విధిస్తామని ఆమె తెలిపారు ఈ సందర్భంగా సిఐ కృష్ణ మాట్లాడుతూ పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారని తల్లిదండ్రులు పిల్లలు సుఖ సంతోషాలతో ఉండాలంటే వారికి రోడ్డు భద్రత నియమాలను చెప్పాలని బయటికి వెళ్లేటప్పుడు హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకునే విధంగా వారికి చెప్పాలని ఆయన అన్నారు. రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్ర, వెహికల్ ఇన్స్పెక్టర్ సైదులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

రాంపురం బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. రెండు కోట్ల 70 లక్షలు మంజూరు

- ఎమ్మెల్యే మేఘారెడ్డిని సన్మానించిన గ్రామస్తులు

నవ తెలంగాణ పెబ్బేరు
పెబ్బేరు మండల పరిధిలోని రామాపురం గ్రామానికి రెండు కోట్ల 70 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం కొరకు వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి కృషిచేసి నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పెబ్బేరుకు వచ్చిన ఎమ్మెల్యే తడి మేఘారెడ్డిని రామాపురం ప్రజలు రామాపురం కాంగ్రెస్ నాయకులు కే సత్యనారాయణ రెడ్డి, భగవంతు, మార్కెట్ డైరెక్టర్ షహీన్, బాలరాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మెగా రెడ్డి కి కృతజ్ఞతలు చెప్పి శాలువాతో ఘనంగా సన్మానించారు.
ప్రజా యుద్ధనౌక గద్దర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే
ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భంగా పెబ్బేరు పురపాలక కేంద్రంలోని సుభాష్ చౌరస్తా నందు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ పాటలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ సాధనలో గద్దర్ కృషి అమోఘం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | ఫిబ్రవరి 01, 2025 | www.navatelangana.com

బీసీ వసతి గృహాలకు వస్తువుల సరఫరాకు ఆహ్వానం

• అదనపు కలెక్టర్ పి.అమరేందర్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వసతి గృహాలు(28) బీసీ ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలకు అవసరమైన 26 రకాల వంటపాత్రలు, ఇతర సామాగ్రిని వసతి గృహాలకు సరఫరా చేయుటకు ప్రభుత్వం నునంచి గుర్తింపు పొంది ట్రేడ్ లైసెన్స్ కలిగిన ఆసక్తి గల వ్యాపారస్తుల నుంచి సీల్డు టెండర్ కోరనైనదని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి.అమరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాలకు 26 రకాల వంట పాత్రలు, ఇతర సామాగ్రిని వసతి గృహాలకు సరఫరా చేయుటకు ఆసక్తి గల వారు టెండర్ ప్రాసెసింగ్ ఫీజు క్రింద రూ.20వేల జిల్లా బీసీ డెవలప్‌మెంట్ అధికారి నాగర్‌కర్నూల్ 1 వారి పేరు మీద డి.డి. రూపంలో చెల్లించవలెను. టెండర్ షెడ్యూల్ ఫారంను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృది అధికారి, కార్యాలయం, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఫిబ్రవరి 1 నుంచి 6 వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4గంటలకు వరకు పొందవచ్చునన్నారు. పూర్తి చేసిన టెండర్ ఫారంను చివరి తేది ఫిబ్రవరి 7, 2025 సాయంత్రం 4 గంటల లోగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృధి అధికారి, కార్యాలయం, నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేసిన సిల్డ్ బాక్స్‌లో వేయగలరు. అట్టి టిండర్‌ను అదనపు కలెక్టర్, (రెవెన్యూ)/ చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, నాగర్‌కర్నూల్ గారి కార్యాలయంలో ఫిబ్రవరి 10, 2025న మధ్యాహ్నం 3గంటలకు తెరువబడును. గడువు తరువాత వచ్చిన టెండర్ ఫారంలు స్వీకరించబడవని తెలిపారు.

ప్రజా చైతన్య పాట గద్దర్



నవతెలంగాణ - బల్మూరు

ప్రజల చైతన్యానికి.. ప్రజా ఉద్యమ గేయకర్త, తెలంగాణ సాధనలో పొడుస్తున్న పొద్దు పాటైన గద్దర్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని గద్దర్ అభిమానులు కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు గద్దర్ జన్మదిన సందర్భంగా అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాటల ద్వారా ప్రజలను చైతన్య పరచడమే గాక తన జీవితకాలం అంతా ప్రజల స్వేచ్ఛ కోరుతూ పాటలు పాడారని అన్నారు. సమాజంలోని ప్రతి వర్గాన్ని ఎంచుకొని వారి కష్ట, నష్టాలను తెలుసుకొని పాటలు పాడుతూ ప్రజలను చైతన్యపరిచారని అన్నారు. నిత్యం ప్రజల కష్టాలపైనే పాటలు పాడిన మహా వ్యక్తి గద్దర్ అని ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, గణేష్, చాంద్ పాషా, తిరుపతయ్య, రఫీ, వెంకటయ్య, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఆ మండలం మస్తు రిచ్ గురూ..!

• అధికారుల సంపాదన లక్షల్లో
• పోలీస్, రెవెన్యూ పోస్టులకు మస్తు గిరాకీ
• పోటీపడి మరీ పోస్టులు తీసుకుంటున్నారు
• అంతా దుందుభిమాయే..





నవతెలంగాణ-ఉప్పునుంతల

ఆ మండలం మస్తు రిచ్ గురూ.. ఎందుకంటే అధికారుల సంపాదన ఆ మండలంలో లక్షల్లో ఉంటుంది మరి. ఇక్కడ సాధారణంగా ట్రాన్స్‌ఫర్‌లపై రావాలంటే అదృష్టం అనేది పెట్టిపుట్టి ఉండాలి. కానీ అలా అదృష్టం కొద్దీ వచ్చిన వారు చాలా తక్కువే అని చెప్పుకోవాలి. ఎందుకంటే సాధారణ బదిలీల కంటే పైరవీలతో పట్టు పట్టి వచ్చిన అధికారులే ఎక్కువ అనే చర్చలు మండలంలో సర్వసాధారణం. ఇంతకీ ఆ మండలం ఏది అనుకుంటున్నారా..? అదేనండి.. నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం. దీనికంతటికి కారణం ఏంటని ఆశ్చర్య పోతున్నారా..? అదేనండి దుందుభి మహత్యం. ప్రకృతి ప్రసాదించిన దుందుభినది ఇసుక ఇక్కడ రాత్రి, పగలు తేడా లేకుండా పోలీస్, రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే అక్రమ ఇసుక రవాణా నిరంతరం కొనసాగుతుంది. అక్రమ ఇసుక మాఫియాకు ఈ రెండు శాఖలే అండదండగా కొనసాగుతుంది. అందుకే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కూడా రిచ్ మండలంగా ఉప్పునుంతల పేరుగాంచింది. గత పదేళ్లుగా ఈ మండలానికి పోలీస్, రెవెన్యూ అధికారులు రావాలంటే అతి ఉత్సాహంగా పోస్టింగులు తీసుకుంటున్నారనేది జగమెరిగిన సత్యం. ఎందుకంటే డిపార్టుమెంటులో ప్రభుత్వం అందిస్తున్న జీతంతో బతకాలంటే సంవత్సరాలు గడవాలి. కానీ ఈ మండలంలో ఉద్యోగం చేస్తే ప్రభుత్వం అంది స్తున్న జీతానికంటే 100 రెట్లు అధికంగా సంపాదిస్తామనే నమ్మకం వారిలో బలంగా ఉంటుంది. దీనికి కారణం కేవలం దుందుభి నది నుంచి తరలించే అక్రమ ఇసుక రవాణాకు సంబంధించిన ముడుపులు. మూడు పువ్వులు.. ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. దుందుభినది పరివాహక గ్రామాలైన దాసర్లపల్లి, మామిళ్ళ పల్లి, లక్ష్మాపూర్, పెద్దాపూర్, మొల్గార, జప్తిసదగోడు గ్రామలతో పాటు వంగూర్ మండలంలోని ఉల్పర, మిట్ట సదగోడు, డిండి, చింతపల్లి గ్రామాలు దాహనకాండలా మారిన గ్రామాలుగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఇక్కడి గ్రామాలకు చెందిన నేతలు గానీ రైతులు గానీ గ్రామ యువకులు గానీ జరుగుతున్న అక్రమాలపై నోరెత్తి ప్రశ్నించలేని స్థితిలోకి దిగజారిపోయిన పరిస్థితి. సాగుతున్న దందాలో కాస్తో కూస్తో వాటాను అందుకుంటున్న స్థానికనేతల నోర్లు మూగబోయాయి. గ్రామాల అభివృద్ధిపై బాధ్యత మరిచిన యువత స్మార్ట్ ఫోన్ల మాయలో పడి చీక ట్లో మొగ్గుతున్న దీనస్థితిలో యువతరం ఉన్నారు. వ్యవసాయాన్ని మరచి కనుమ రుగయ్యే స్థాయిలో రైతులు ఉన్నారు. కాబట్టి జరుగుతున్న అన్యాయాన్ని అక్రమాలను ఎదిరించేవారు. లేకనే అధికారులు కూడా అక్రమ సంపాదనకు అలవాటు పడి అవినీతిని ప్రోత్సహించే దిశలో పయనిస్తున్నారు. అందుకే ఈ మండలానికి అధికారుల పోస్టింగులకు భలే గిరాకీ ఉందని మండల ప్రజలు చర్చిస్తుంటారు.

పోలీసుల పాత్రే కీలకం..

వాస్తవానికి దుందుభి నదిపై సర్వహక్కులు మైనింగ్ రెవెన్యూ శాఖలది కానీ కీలక కీరోల్ పాత్ర పోలీసులది. ఎందుకంటే వారికి ముడుపులు చెల్లించకుంటే ఒక్క ట్రాక్టర్ కూడా ముందుకు కదలదు. ఒక్కో ట్రాక్టర్‌కు 15 వేలు చొప్పున మూడుపులు చెల్లించాలి. అప్పుడుగాని ఆ సార్లు శాంతించరు. అక్రమ దందాకు అవినీతి ఆఫీసర్ల అండదండలు పుష్కలంగా ఉండటం వల్లనే ఇసుక అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా కొనసాగుతుంది.

రాత్రి డ్యూటీకే ముగ్గు చూపుతున్న పోలీసులు..

పెద్దాపూర్, మొల్గార గ్రామాల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు పోలీసుల సహకారం 100శాతం పుష్కలంగా ఉంటుందని జగమెరిగిన సత్యం. ఎందుకంటే నైట్ డ్యూటీలో ఉన్న అధికారులు ఒక్కరోజే దాదాపు 20 వేలకు పైగా అక్రమ సంపాదనే, ఇందుకు కారణం 15 వేలు పెద్ద సార్లకు నెల మామూలు అప్పగించినా చిన్న సార్లకు రాత్రి ఖర్చులకు ఒక్కో ట్రాక్టర్‌కు 500 చెల్లించాల్సిందే. దాంతో రాత్రిళ్ళు అక్రమ దందా సక్రమంగా సాగుతుందని ఇదే ఒక నిదర్శనమని చెప్పుకోవాలి. దీంతో రాత్రి డ్యూటీ చేయడానికి పోలీసులు ఉత్సాహంగా ఉంటారని విశ్వాసనీయ సమాచారం.

వనరులున్నా వ్యవసాయ సున్నా..

మొల్గార గ్రామంలో దుందుభి నది సమీపంలో ఉన్న బ్రిడ్జి నుంచి శివాలయం వరకు ఉన్న సుమారు 30 ఎకరాలు గైరాను పంట పొలాలను పుష్కలంగా నీళ్లు ఉన్నా పంటలు పండించకుండా వాటిని కమర్షియల్‌గా ఇసుక డంపుల కోసం ఇసుక, ఇసుక తరలించడానికి బాటల కోసం వాడుతున్నారు. ఐతే తాత ముత్తాతలకు ఇచ్చిన ప్రభుత్వ భూములను సాగుకు వాడుకోకుండా సాగుకు యోగ్యం కాకుండా వినియోగంలో లేకుండా చేస్తున్న రైతులపై వ్యతిరేక ప్రభావం మొదలైంది. గంటెడు భూమి లేని నిరుపేద దళితులకు ఇలాంటి భూమిని స్వాధీనం చేసుకొని ఇవ్వాలని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వాటిపై ప్రభుత్వం నాజర్ పెట్టాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొన్న నిర్వహించిన రైతు భరోసా సర్వేలో భాగంగా సాగుకు యోగ్యంకాన్ని భూములుగా గుర్తించి కమర్షియల్ భూములుగా రికార్డుల్లో నమోదు చేయాలని పలువురు చర్చిస్తున్నారు.

• మూగబోయిన ఇంటలిజెన్స్ వర్గాలు..

అవినీతిని అక్రమాన్ని సక్రమ మార్గంలో నడిపించదానికి నిఘా వర్గాలు (ఇంటలిజెన్స్ అధికారులు) కూడా మూగబోయి నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. అంతేకాకుండా జరుగుతున్న అవినీతిపై ఎవరైనా వారికి సమాచారం అందించినా ఆ ఫోటోలు, వీడియోలు ఆధారంగా వసూళ్లకు పాల్పడుతున్న అధికారులకు చూపించి వారు కూడా ఆ అవినీతి సొమ్ములో భాగస్వాముల వుతున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇక చేసేదేమీ లేక ప్రశ్నించే వారే మూగబో యారు. దీంతో ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మొద్దు అర్థం కాని సందేహంతో ప్రజలు అయోమయంలో పడ్డారు. అందుకే ఇంతలా జరుగుతున్న అవినీతిని దృష్టిలో ఉంచుకొని రిచ్ మండలంగా ప్రజలు చర్చించుకుంటారు.

ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలి..



ఉదయం పూట ప్రభుత్వ అభివృద్ధి పనులకు, నూతనగా ఇల్లు కట్టుకునే వారికి అధికారులు పర్మిషన్ ఇచ్చి ఇసుక తీసుకపోతే ఏమి ఇబ్బంది లేదు. కానీ రాత్రి సమయంలో జేసీడీలో లోడ్ చేసి ట్రాక్టర్‌తో డంపు చేసి విచ్చలవిడిగా బయటికి అమ్ముకుంటున్నారు. రాత్రి వేళలో ఇసుక నడుస్తే సంబంధిత అధికారులు నియత్రించాలి. వాగులోకి ట్రాక్టర్ పోకుండా కందకాలు తియ్యాలి. ఏ గ్రామం పరిధిలో నుంచి ఇసుకను తరలిస్తే ఆ గ్రామానికి ఆదాయం ద్వారా వచ్చే ఆదాయంలో గ్రామపంచాయతీకి 50శాతం ఆదాయం వచ్చేలా ప్రభుత్వ యంత్రాం గం చర్యలు తీసుకొని లక్షల రూపాయలు ప్రభుత్వ ఆదాయం సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

- కొత్త రవీందర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఉప్పునుంతల.

అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తాం..



ఇసుక పర్మిషన్ ఇచ్చే అధికారం రెవెన్యూ, మైనింగ్ శాఖలకు ఉంటుంది. ఇసుక పర్మిషన్ ఇవ్వడంలో మాకు ఎలాంటి రైట్స్ ఉండవు. రెవెన్యూ మైనింగ్ శాఖలకు అక్రమ రవాణా ఇసుకను అరికట్టడంలో పోలీసు శాఖ ప్రొటెక్షన్ ఇస్తున్నాం. మేము ఎలాంటి మామూలు తీసుకోవడం లేదు. నేను వచ్చాక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లపై 20 కేసులు కూడా నమోదు చేశాం. ఇసుకపై కొందరు అసత్య ఆరోపణలు చేస్తుంటారు. ఇసుక అక్రమ రవాణాపై ప్రజల నుంచి ఫిర్యాదు వస్తే స్పందించి ఇల్లీగల్ అని తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

-వెంకట్ రెడ్డి, ఎస్సై, ఉప్పునుంతల మండలం.

ప్రజల మన్ననలు పొందే సేవ చేయడం అదృష్టం

• డీఆర్డీఓ ఓబులేషు



నవతెలంగాణ-వెల్దండ

ఒక ఉద్యోగి తన వృత్తిరీత్యా ప్రజల మన్ననలు పొందే సేవ చేయడం ఎంతో అదృష్టమైన విషయమని డీఆర్డీఓ ఓబు లేషు అన్నారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రాజకుమార్ పదవీ విరమణకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో అధికార దర్పం లేకుండా ప్రజలకు అవసరమై న సేవలు చేయడం ఉత్తమమైన పని అన్నారు.రాజ్‌కుమార్ లాంటి ఉద్యోగి తన ఉద్యోగరీత్యా ప్రజల మన్నలను పొంది పదవి విరమణ పొందడం హర్షనీయమన్నారు. ఒక ఉద్యోగి పదవి విరమణను పండగల చేయడం ఆయన ఉద్యోగిగా చేసిన సేవలకు గుర్తింపు అన్నారు.ఉద్యోగిగా 30ఏళ్ల పాటు ఓర్పుతో విధులు నిర్వహించి ఎలాంటి ఆటంకాలు, అడ్డులు లేకుండా పదవీరవ పొందడం ఆయన నిజాయితీకి నిదర్శనమన్నారు. ఒక్కోసారి పై అధికారులుగా మేము సైతం పని ఒత్తిడికిలోను చేసిన సహనంతో ఓపికతో తమ విధులను నిర్వహించారన్నారు. అనంతరం గజమాలతో రాజ్‌కుమార్, జయలత దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీ డీలు చంద్రశేఖర్, శ్రీనివాస్, హెచ్ఆర్ మేనేజర్ అనంద్ కుమార్, టీసీఎస్ పవన్, ఎంపీడీఓ సత్యపల్ రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, ఏపీఓ ఈశ్వర్ జి, సూపర్ం డెంట్ రేవంత్ రెడ్డి, ఈసి దేవేందర్ గౌడ్, సిబ్బంది రాము, ఉసెన్, సత్యనారాయణ, లింగం, చెన్నయ్య క్రాంతి, రవి, శ్రీశైలం, కృష్ణయ్య, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకోవాలని ఆసక్తి గలవారు ఫిబ్రవరి 1, 2025 లోగా 5వ తరగతి చదివే విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అకుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 6, 7, 8, 9వ తరగతిలో కూడా అట్టి వాటికి కూడా దరఖాస్తులు చేసుకోవాలని ఈ అవకాశాన్ని విద్యార్థులు, విద్యార్థులు తల్లి దం డ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఏమైనా సందేహాలు ఉంటే 7995010618 నెంబర్‌కు ఫోన్ చేసుకోవాలని ఆయన సూచించారు.

ఫారెస్ట్ - రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలి

• తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎస్.అశోక్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలో గల ఎర్రగట్టు బొల్లారంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఆ గ్రామాన్ని సందర్శించడం జరిగింది. అదేవిధంగా వివిధ సమస్యలు గ్రామస్తులతో అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఎర్రగట్టు బొల్లారంలో 60 సంవత్సరాల నుంచి నివాసం ఉన్నప్పటికీ 50 కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారన్నారు. కానీ ఎన్ని ప్రభుత్వాలు మారిన ఇప్పటివరకు ఇంటి పట్టాలు లేవని కనీసం ఉండడానికి గూడు కట్టుకుందామని బేస్ మెంట్లు వేసుకున్న ఇంటి స్లాబులు వేయనివ్వడం లేదని ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తాత్కాలికంగా రెవెన్యూ అధికారులు ఇండ్ల పట్టాలు ఇచ్చిన ఇంటికి రేకులు మాత్రమే వేయనిస్తున్నారని ఇండ్ల స్లాబులు వేయనివ్వడం లేదని ఆ గ్రామస్తులు వాపోతున్నారన్నారు. స్వాతంత్రం వచ్చే 75 సంవత్సరాలు అయినప్పటికీ దళితులకు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వడం లేదని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు గాని మంచినీటి సౌకర్యం గాని డ్రైనేజీ వ్యవస్థ గాని సరిగ్గా లేవని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా లేవని ఆయన అన్నారు. వాటర్ ట్యాంక్ నిర్మాణం జరిగింది కానీ నీరు రావడంలేదని అన్నారు. కాబట్టి తక్షణమే ఈ ప్రభుత్వం స్పందించి గ్రామానికి తగిన ఏర్పాట్లు చేసి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంటి, భగవాన్ దాస్, విజయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5గంటల నుంచి సుప్రభాత సేవ, అభిషేకాలు, వాసవి మాత పారాయణం, పల్లకీ సేవ, సామూహిక కుంకుమార్చన, హోమం అగ్నిగుండం ప్రవేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంప శ్రీనివాసులు, జిల్లా సంఘం అదనపు కార్యదర్శి చిగుళ్ళపల్లి శ్రీధర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, ఆర్యవైశ్య సంఘం, అవోప, వాసవి క్లబ్ అనుబంధ సంఘాలు ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మౌనిక, యువజన సంఘం అధ్యక్షుడు తరుణ్, సంఘాల నాయకులు రమేష్ బాబు పాల్గొన్నారు.

బిజినేపల్లి : ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పాలెం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో శుక్రవారం ఆర్య వైశ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి తన భౌతిక దేహాన్ని విడిచి భగవంతునితో ఐక్యమైన రోజునే వాసవీ ఆత్మార్పణ దినోత్సవం జరుపుకుంటారని మండల అధ్యక్షుడు గంధం వెంకటేశ్వర్లు అన్నారు. కార్యక్రమానికి పాలెం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త బాలరాజు, కోశాధికారి రాఘవేందర్, సలహాదారులు రామకృష్ణ చంద్రశేఖర్ కృష్ణమోహన్, మనసాని శ్రీధర్, సంతోష్, శ్రీనివాసులు, మహేష్, దామర శేఖర్ పాల్గొన్నారు.



ప్రజలకు అధునాతన వైద్య సేవలు

• ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
• అతి తక్కువ ధరలో అందించడమే సీబీఎం మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి లక్ష్యం





నవతెలంగాణ-అచ్చంపేట

హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు, ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు అతి తక్కువ ధరలో అవినాతనమైన వైద్య సేవలు అందించడమే సీబీఎం మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి స్థాపించడం జరిగిందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం హైదరాబాదులో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు సంబంధించిన ఆస్పత్రిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, సీబీఎం ఆస్పత్రిని ప్రారంభించారు. ప్రభుత్వ సహకారంతో ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ అందించడం జరుగుతుందని సీఎం రిలీఫ్, ఇన్సూరెన్స్ మొదలైన సదుపాయాలు ఆస్పత్రిలో కల్పించడం జరుగుతుందన్నారు. సీబీఎం మల్టీస్పెషల్టి ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు పూర్తిస్థాయిలో తక్కువ ధరలో అందిస్తామన్నారు. కటకం శ్రీనివాసచారి భాగస్వామ్యంతో ఈ యొక్క ఆస్పత్రిని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఆస్పత్రి ప్రారంభోత్సవంలో అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా ఈదమ్మ విగ్రహ ప్రతిష్ట







నవతెలంగాణ-కొల్లాపూర్

ఘనంగా కొల్లాపూర్ ప్రజల రైతుల గ్రామదేవత ఈదమ్మ విగ్రహ ప్రతిష్ట తమ సొంత 90లక్షల ఖర్చులతో నిర్మాణం చేపట్టిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దంపతులు సమక్షంలో వేద పండితులతో హెూమ మంత్రోచ్ఛారణలతో ఈదమ్మ, ఎల్లమ్మ, ఈరన్న, పోతురాజుల విగ్రహాలను శుక్రవారం ప్రతిష్ఠించారు. గత మూడు రోజుల నుంచి వేద పండితులచే అనేక రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవత మూర్తుల విగ్రహాలను పోతురాజుల వేష ధారణలో కోలాటాల డప్పు వాయిద్యాలతో మహిళలు పూనకాలతో ఊగిపోయారు. బాణా సంచాలతో పుర వీధుల గుండా ఊరేగించారు. కొల్లాపూర్ పరిసర గ్రామాల్లో ప్రతి ఇంటిలోని ఆడపడుచులను పిలుచుకొని వారికి వాయనాలు ఒడిబియ్యాలు నింపుకుంటూ బచ్చాలు చేసుకుని తొలి నైవేద్యం అమ్మవారికి సమర్పించి ఇంటి ముంగిలిలో రంగురంగుల ముగ్గులు వేసి కుటుంబాలు మొత్తం పిల్లాపాపలతో ఆహ్లాదంగా ఉత్సాహంగా గడుపుతూ అమ్మవారి సమక్షానికి ఒడిబియన్ నింపుకున్న వారు బయలుదేరి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమాల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడారు. కొల్లాపూర్ విలవేల్పు అయినా ఈదమ్మ తల్లి పునర్ విగ్రహ ప్రతిష్ఠను చేపట్టడం పూర్వజన్మ పుణ్యమన్నారు.ఇంత భారీ ఖర్చుతో ప్రజల రైతుల కోసం ఇలాంటి కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు.రైతులు పాడిపంటలతో తన ధాన్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ నాయకులు రైతులకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



కారుకొండ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల కారుకొండ పాఠశాలను మండల విద్యాధికారి రఘునందన్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల సంబంధించిన మధ్యాహ్న భోజనం, విద్యార్థుల రిజిస్టర్లు, ఉపాధ్యాయుల రిజిస్టర్ తదితర రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన అపార్ ఐడి నెంబర్లను విద్యార్థులందరికీ జనరేట్ చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులు సూచించడం జరిగింది. తరగతి వారిగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వారి వెంట ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉన్నారు.

సామూహిక మరుగుదొడ్లు నాణ్యతగా నిర్మించాలి

నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని గుండాల ఆలయ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మిస్తున్న సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం నాణ్యతగా నిర్మించాలని డీఆర్డీఓ ఓబులేషు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుండాల ఆలయ సమీపంలో నిర్మిస్తున్న సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. పనులు నిర్ణిత సమయంలోగా పూర్తిచేయాలని సూచించారు. అలాగే మండల పరిధిలోని చెరుకూరు, పోచమ్మగడ్డ తండాలలో వన నర్సరీలు పరిశీలించారు. ఆయన వెంట ఈసీ దేవేందర్ గౌడ్, కార్యదర్శిలు, అధికారులు తదితరులు ఉన్నారు.



రోడ్డు భద్రతను పాటిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం : ఆర్డీఓ



పెద్దకొత్తపల్లిలో..

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకో వాలని ఆర్డీవో ఓ.మహేష్ అన్నారు. శుక్రవారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఉన్న అన్ని ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత గురించి పాటించాల్సిన నియమాల గురించి విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు సేఫ్టీ రూల్స్ గురించి వివరించారు.

ఈ కార్యక్రమాన్ని కొల్లాపూర్ నియోజకవర్గ ప్రైవేట్ స్కూల్‌లో యజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆర్డీఓ స్థానిక ఎస్సై సతీష్ కుమార్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ట్రస్మా కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రఘుపతి రెడ్డి, ఆల్ సెయింట్స్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జోసెఫ్ మాథ్యూ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి ప్రాంతంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆర్టీసీ డిపో మేనేజర్ సుభాషినితో పోలీస్ సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి శుక్రవారం చర్చించారు.మేనేజర్‌ను ఆమె చాంబర్‌లో కలిసి పలు అంశాలపై చర్చించారు. పట్టణంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన బస్ స్టాప్‌ల వద్ద బస్సులు ఆపకుండా మరోచోట ఆపడం వల్ల వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. నిర్దేశించిన స్థలాలలోనే ఆర్టీసీ బస్సులు ఆపే విధంగా ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షానావాజ్ ఖాన్ ఉన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై..
అవగాహన కలిగి ఉండాలి : సీఐ



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట మండల పరిధిలోని జాజా పూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు దాటే సమయంలో, రోడ్డుపై నడుస్తున్నప్పుడు, పాఠశాలకు ఇంటికి వచ్చే పోయే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు భద్రతపై ఇంట్లో తల్లిదండ్రులకు చుట్టుపక్కల స్నేహితులకు అవగాహన, సైబర్ నేరాలు, సెల్ ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్తలు పాటించాలని తదితర విషయాలపై ఎంవీఐ మేఘా గాంధీ, ఎస్ఐ రాముడు లతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శివ కుమార్, ఎంవీఐ మేఘా గాంధీ లు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండి రోడ్డు ప్రమాదాల పై అవగాహన కలిగి ఉండి, రోడ్డుపై వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తే చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించ గలుగుతామని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి దగ్గర రోడ్డుపైన మైనర్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. తమ తల్లిదండ్రులు, అన్న, తమ్ముడు ఇంటికి వచ్చే సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుప వద్దని తెలిపాలని అన్నారు. వాహన దారులు సురక్షితంగా వాహనాలు నడిపి తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించని వారి లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు పంపించడం జరుగుతుందని, రాష్ డ్రైవింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ వాహన పత్రాలు తప్పకుండా కలిగి ఉండాలని మీరు కూడా ఇంట్లో తల్లిదండ్రులకు తెలిపాలని అధికారులు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రధానం



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ స్కూల్లో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం స్థానిక గ్రౌండ్ స్కూల్ లో డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ మెగా గాంధీ, నారాయణపేట సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఇప్పటినుంచి అవగాహన కలిగి ఉండడం చాలా ముఖ్యమైనదని, చిన్నప్పటి నుంచి రోడ్డు భద్రతా నియమాలను నేర్పడం వల్ల వారు భవిష్యత్తులో బాధ్యతాయుతంగా వ్యవహరించ వచ్చని తెలిపారు.

శిశుమరణాలను తగ్గించేందుకు కృషి చేయాలి

- జిల్లా వైద్య , ఆరోగ్య శాఖదికారిణి డా. సౌభాగ్య లక్ష్మి



నవతెలంగాణ - నారాయణపేట

శిశు మరణాలు తగ్గించేందుకు కృషి చేయాలని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖదికారిణి డా. సౌభాగ్య లక్ష్మి సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో శిశు మరణాలపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖదికారిణి మాట్లాడుతూ శిశు మరణాలు తగ్గించేందుకు గర్భిణిగా ఉన్నప్పటి నుంచి తగు జా గ్రత్తలు తీసుకోవాలని, మేనరికపు వివాహాలు చేసుకోకపోవటం మంచి దని సూచించారు. ప్రతి గర్భిణులు గత కాన్పుల వివరాలు తీసుకోవాలని, రక్త పరీక్షలు నిర్వహించి వారి స్థితిగతులను అంచనా వేసి నాణ్యమైన పోషకాహారం అందించాలని అన్నారు. గర్భిణీలను చెకప్ చేసి సరైన సమయానికి వైద్యం అందించాలని డాక్టర్‌లకు సూచించారు. పుట్టిన పిల్లలకు సరైన సమయం లో టీకాలు ఇప్పించాలని, పాలు పట్టే విధానం బాలింత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లి బిడ్డల ఆరోగ్యం గురించి ఆశాలు అవగాహన కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. మహేంద్ర వర్మ పిడియాట్రిక్, డా.ఎన్. శైలజ పీఓఎంహెచ్ఎన్, డా.జె. సాయిరాం, ప్రోగ్రాం అధికారి, డా. రాఘవేందర్ పీఓ , టి.బిక్షపతి, డీపీఓ గోవింద రాజు ఎంహో హెచ్ఈఓ, శ్రీనివాసులు డీఈఎంఓ, సూపర్‌వైజర్లు, ఏఎస్ఎం లు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలో వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్స వంను శుక్రవారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సంద ర్భంగా మక్తల్ తహసీల్దార్ ఇల్లూరి సతీష్ కుమార్ అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు గూరచారి, పవన్ కుమార్ జోషి తహసీల్దార్‌కు శాస్త్రయుక్తంగా వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మనసాని వెంకటేష్ తహసీల్దార్‌ను శాలువాతో సన్మాని ంచారు. ఉదయం అమ్మవారికి ఏకాంత సేవ, పంచామృత అభిషేకం, ఆలయ అర్చ కులు గూరాచారి వాసవి మాతను అద్భుతంగా అలంకరించారు. అనంతరం ఆర్యవైశ్య మహిళలు సామూహిక కుంకుమార్చన, విష్ణు సహస్ర నామాలు, లలిత సహస్రనామాలు, అమ్మవారి పారాయణం అద్భు తంగా చదివారు, మహా మంగళ హారతి అనంతరం తీర్థప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ, రథోత్సవం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కట్టా సురేష్,పోర్ల వెంకటేష్, బొరిశెట్టి భాస్కర్, కట్టా శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ, బొరిశెట్టి పద్మ, వడ్వాట్ సుజాత, అగ్లారం రేఖ, మనసాని దేవి, కట్ట ఉషారాణి, ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘం పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు ..
తలెత్తకుండా ముందస్తు చర్యలు

- మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు భాగంగా పది రోజుల పాటు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కు సంబంధించి వాటర్ సప్లై మరియు ఆవా సంలో పనిచేస్తున్న చేతిపంపులు, సింగల్ ఫేస్ మోటార్స్ , త్రీఫేస్ మోటార్స్, ఓపెన్ వెల్స్, పైప్ లైన్ లీకేజీలు రిపేర్ చేయవలసినవి గుర్తించి వాటిని బాగు చేసి తద్వారా తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండుటకు మిషన్ భగీరథ ఇంజనీర్లు గ్రామాలకు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు పర్యటిస్తున్నట్లు తెలిపారు . ఏమైనా తాగునీటి సమస్యలు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1800- 599- 4007 కి సంప్రదించాలని కోరారు.

సీఎంను కలిసిన నారాయణపేట ఎమ్మెల్యే



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డి లు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలోని సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం లో భాగంగా కొన్ని మార్పులు చేర్పులు చేయడం వలన నారాయణపేట రైతులకు అదనంగా వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, నియోజకవర్గంలోని ధన్వాడ మండలంలోని డిగ్రీ కళాశాలలకు నూతన భవనం, కోయిలకొండ మండలంలో డిగ్రీ కళాశాల, మరికల్ మండలంలో ఇంటర్మీడియట్ కళాశాల, ధన్వాడకు డబుల్ లేన్ రోడ్డు తదితర వాటిపై చర్చించి నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 3 కొత్త మండలాలు, నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుపై చర్చించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారాయణపేట నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

అభివృద్ధికి ఆమడదూరంలో గ్రామపంచాయతీలు

- ఆరు జీపీలకు ఇన్‌చార్జ్ కార్యదర్శులే దిక్కు..!
- జీతం ఒక చోట.. పని వేరే చోట
- ఇబ్బందుల్లో గ్రామస్తులు
- అధికారులు స్పందించాలి



నవ తెలంగాణ - ఊట్కూర్

సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో గ్రామాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించారు. మండలంలో కొన్ని గ్రామాలకు పూర్తిస్థాయి పంచాయతీ కార్యదర్శులు లేని కారణంగా గ్రామాలలో ఇన్‌చార్జ్ కార్యదర్శుల పాలన కొనసాగుతోంది. దీంతో అటు అదనంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులకు అదనంగా గ్రామ పంచాయతీలు కేటాయించి పనులు అప్పగిం చడంతో అనుకున్న స్థాయిలో గ్రామాలకు సమయం కేటాయించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలో 23 గ్రామ పంచా యతీలు ఉండగా వీటిగ్గాను ఆరు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గత 11 నెలల క్రితం నుంచి డిప్యూటేషన్ పై వేరే మండలాలకు వెళ్లడంతో ఇక్కడున్న ఆరు గ్రామ పంచాయతీలకు రెగ్యులర్ కార్యదర్శులు కరువైపోయారని ప్రజలు పేర్కొంటున్నారు. ఉన్న పంచాయతీ కార్యద ర్శిలు గ్రామాలకు సమయపాలన పాటించకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్య పనులతో పాటు తదితర పనుల్లో జాప్యం జరుగుతోందని పేర్కొంటున్నారు.

ఆరు గ్రామాలకు..
ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శులే దిక్కు

మండలంలోని కొల్లూర్ గ్రామానికి సమస్తాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్నారు. పెద్దపొర్ల గ్రామానికి కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి , చిన్న పొర్ల గ్రామానికి ఎడవెల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి , మల్లేపల్లి గ్రామానికి నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ,తిప్రస్ పల్లి గ్రామానికి ఓ బ్లా పూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ,లక్ష్మీ పల్లి గ్రామానికి నిల్ గుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శిలు గత 11 నెలల నుంచి ఇన్‌చార్జ్ కార్యదర్శులుగా కొనసాగుతున్నారు . మండలంలో చిన్న గ్రామ పంచాయతీ లకు పంచాయతీ కార్యదర్శులు ఇన్‌చార్జీలుగా వ్యవహరిస్తున్నారు . పెద్దగ్రామ పంచాయతీలకు ఇన్‌చార్జ్ కార్యదర్శులతో కొనసాగుతున్నట్లు ఆయా గ్రామప్రజలు పేర్కొంటున్నారు. ఆరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఇన్‌చార్జి కార్యదర్శుల పాలన కొనసాగుతుండడంతో పలు అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతుందని ప్రజలు విమర్శి స్తున్నారు. ఆరుగురు పంచాయతీ కార్యదర్శిలు జీతం ఇక్కడ పని వేరే మండలంలో చేయటంపై మండలప్రజలు ఆసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కార్యదర్శులకు డిప్యూ టేషన్‌ను రద్దుచేసి స్థానికంగానే ఆరు గ్రామ పంచాయతీలకు రెగ్యులర్ పంచాయితీ కార్యదర్శులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీ కార్యదర్శులు
స్థానికంగా ఉండడం లేదు ..

మండలంలో ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించల్సి ఉండగా ఇందుకు భిన్నంగా వేరే ప్రాంతాల్లో ఉండి గ్రామాలకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామాలకు సకా లంలో చేరలేకపోతున్నారన్న విమర్శలు మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శులను నియమించాలి..



మండలంలో పెద్ద పొర్ల గ్రామంతో పాటు మరో ఐదు గ్రామ పంచాయతీలకు రెగ్యులర్ పంచాయతీ కార్యద ర్శులను నియమించాలి. రెగ్యులర్ పంచాయతీ కార్యద ర్శులు గ్రామాల్లో ఉంటే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అధికారులు స్పందించి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులను నియమించాలి.

-ఈశ్వర్, మాజీ ఉపసర్పంచ్ , పెద్ద పొర్ల

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన



నవ తెలంగాణ - నారాయణపేట

వెనుకబడి ఉన్న నారాయణపేట జిల్లాకు నేడు జరిగే కేంద్ర బడ్జెట్లో నిర్లక్ష్యం చేయొద్దని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం అంబెద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామా రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి జరుగుతున్న కేంద్ర బడ్జెట్ సమావేశాలలో నారాయణపేట జిల్లాను నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్, జిల్లా కేంద్రంలో సైనిక పాఠశాలను వెంటనే మంజూరు చేయాలని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గత హామీ మేరకు జాతీయ హొదా కల్పించాలని డిమాండ్ చేశారు. గత 12 సం. ఎన్డిఎ హయంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నారాయణపేట జిల్లాకు ఎలాంటి న్యాయం చేయలేదని, ఈ సారైన నారాయణపేట ప్రజల ఆశలు నెరవేర్చాలని కోరారు. అందుకు కేంద్ర ప్రభుత్వం నారాయణపేట జిల్లాకు తగిన ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్లో నిధులు కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రామ్, సిపిఎం జిల్లా నాయకులు గోవింద్ రాజ్, దస్తప్ప బొమ్మన్‌పాడ్, బాల్ రామ్ , కాశప్ప ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పవన్ సిపిఎం నాయకులు సత్యప్ప తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి



- యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ శీను

నవతెలంగాణ - గట్టు

మారుమూల గామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ శీను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పైలెట్ ప్రాజెక్టు కింద రవాణా విద్య అభివృద్ధి తదుపరి అంశాలపై గట్టు, కేటీదొడ్డి మండలాలను అభివృద్ధికి జిల్లా అధికారులు నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని అన్నారు. మారుమూల ప్రాంతం నుంచి ఒక వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఆ వ్యక్తిని ఆస్పత్రిల్లో చేరించేలోపే మధ్యలోనే ప్రాణాలు వదిలేస్తున్నారన్నారు. సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు కూలీలుగా మారుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వెనుకబడిన మండలం గట్టు, కేటిదొడ్డి మండలాలు అని, అయితే గట్టు, కేటీదొడ్డి మండలంలో నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్నదని, విద్యకు ఎంతో మంది దూరమవుతున్నారన్నారు. స్కూల్స్, కాలేజీలు వెళ్లాల్సిన విద్యార్థులు సరైన సదుపాయాలు లేక విద్యార్థులు కూలీలుగా మారే అవకాశాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా గట్టు మండలంలో సరైన సదుపాయాలు లేవని, స్కూల్స్ ఉన్న రవాణా బస్సు సౌకర్యాలు లేకపోవడం ద్వారా ఈ మండలం గ్రామా లలో ఉన్నటువంటి స్కూల్స్ కాలేజీలకు విద్యాపకులు కూడా వెనకంజ వేస్తున్నారు సరైన సౌకర్యాలు సరిగా లేవని, కొంతమంది రాజకీయ నాయకులు తమ స్వార్థ రాజకీయాలకు కమిషన్ల కొరకు ఈ గట్టు ప్రజలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేక ఎంతో మంది విద్యార్థులు స్కూల్స్ ,కాలేజెస్ వెళ్తున్నారని, కొంతమంది విద్యార్థులు దూరం ఉండడం రవాణా సౌకర్యం లేకపోవడం ద్వారా స్కూల్స్, కాలేజీ చదువులకు దూరమవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రతి పల్లెకు బస్సులను ఏర్పాటు చేయాలని, పల్లె నుండి మండలానికి వెళ్లాల్సిన విద్యార్థులకు పల్లెలో ఉన్న ప్రజలు ఆస్పత్రికి వెళ్లే విధంగా ఉపాధ్యాయులకు సరైన రవాణా సౌకర్యంలో బస్సులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

- తహసీల్దార్ బీ. వెంకటేశ్

నవతెలంగాణ - క్రిష్ణా

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల తహసీల్దార్ బీ వెంకటేష్ అన్నారు. మండలంలోని హిందూపూర్ గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భారతరాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటా యని, భంగంకలిగించిన వారు ఎంతటి వారైనా సరే శిక్షార్హులవుతారన్నారు. కుల, మత, వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యం, సోదరి భావంతో ఉండాలన్నారు. అనంతరం గ్రామ సభ నిర్వహించారు. అనంతరం ఏఎస్ఐ సురేంద్ర బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామ ప్రజ లందరూ ఐక్యతతో శాంతియుతంగా సమాన త్వంతో కలిసి మెలిసి ఉండాలని, విద్యతోనే విలు వలు పెరుగుతాయని, పిల్లలకు మెరుగైన విద్య అందేలా తల్లిదండ్రులు బాధ్యతలు చేపట్టాలన్నారు. పిల్లల చదువులు మధ్యలోనే ఆపివేయకుండా వారిని ప్రోత్సహించి చదివిస్తే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పిస్తున్న పౌర హక్కులపై పూర్తి అవగాహన కలుగుతుందని గ్రామస్తులకు సూచించారు.





నవ తెలంగాణ - ఊట్కూర్

అంటరానితనం, కుల వివక్షతను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని, ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) లో భాగంగా మండలంలోని మొగ్దుంపూర్ గ్రామంలో పోలీస్, రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం కుల వివక్ష ఉండేదని, ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని, కుల వివక్షతను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కుల నిర్మూల నకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడంజరుగుతుందన్నారు. అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 ఈ చట్టం విశిష్టత ,వినియోగించే విదానం ,(పోక్సో చట్టం),(పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేసి విధానంపై అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్షత నిర్మూలనపై అవ గాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంట రానితనం దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని
నల్లబ్యాడ్జీలతో నిరసన



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలకేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయంలో ఈజిఎస్ పథకంలో పనిచేస్తున్న ఏపీవో కంప్యూటర్ ఆపరేటర్ టెక్నికల్ అసిస్టెంట్‌లు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ పెన్ డౌన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, ప్రతి నెల వేతనాలు వచ్చేటట్టు చూడాలని, పే స్కేల్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సత్య ప్రకాష్ , టెక్నికల్ అసిస్టెంట్లు గోపాల్ , మనిషా , కంప్యూటర్ ఆపరేటర్లు చంద్రశేఖర్, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

విప్లవ కవి, ప్రజా యుద్ధనౌక గద్దర్‌కి ఘన నివాళి



నవతెలంగాణ - ధరూర్

తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోరాటంలో తన ఆట పాటలతో ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన విప్లవ కవి, ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో గద్దర్ చిత్రపటానికి గద్వాల తాలూకా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ధరూర్ రవి సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు ఘన నివాళులర్పించారు. అనంతరం ధరూర్ రవి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, కేఎంఎస్ శ్రవణ్ కుమార్, ఆనంద్ గౌడ్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, ధోని ఆంజనేయులు,జమ్మిచేడు రాము,బిల్డర్ రామకృష్ణ, వడ్డే కృష్ణలతో పాటు తదితరులు ఉన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

• అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లాఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ లోని తమ ఛాంబర్ లో మాదక ద్రవ్యాల నిర్మూలన నార్కోటెక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆదిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి సాగుచేస్తే శిక్షకు గురవుతారని రైతులకు అవగాహన కల్పించాలని, వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ అమ్మే వారి గురించి పౌరులు తమ బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా మీదుగా వెళుతున్న బస్సులను, ఇతర వాహనాలను తనిఖీ చేయాలని, సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై జిల్లాలో పాఠశాలు, కళాశాలల్లో, గ్రామాల్లో వివిధ రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జీవితంలో స్థిర పడాల్సిన సమయంలో దురలవాట్లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, రాబోయే భవిష్యత్‌ను బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.డీ. ఓ శ్రీనివాస రావు, డీ.డబ్ల్యు.ఓ సునంద, జిల్లా వ్యవ సాయ అధికారి సక్రియ నాయక్, ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, వైద్య శాఖ అధికారి సంధ్య కిరణ్, సీ.ఐ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసమే.. అడ్డగోలు హామీలు

• బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అధికారం కోసమే కాంగ్రెస్ పార్టీ అడ్డమైన హామీలు ఇచ్చిందని అందుకే కాంగ్రెస్‌ను 420 పార్టీ అంటారని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జోగులాంబ జిల్లాలోని అన్ని గ్రామాలలోని రైతులకు రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 594 మండలాలకు 12,769 గ్రామాలు ఉన్నా రైతు భరోసా మాత్రం ఒక మండలంలో ఒక గ్రామానికి మాత్రమే వేశారని, మిగిలిన గ్రామాలకు వేయలేదన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో కేవలం 13 గ్రామాలకు మాత్రమే రైతు భరోసా వేశారని, మిగిలిన గ్రామాలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయలేదా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఇచ్చిన 6గ్యారెంటీలు 13 అంశాలు 420 హామీలను ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి 420 రోజులు అయినా ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయకుండా రైతు భరోసా పేరు మీద కూడా రైతులను మోసం చేశారని, ఎక్కడికక్కడ తెలంగాణ రైతులు అధికారులను అధికార పార్టీ నాయకులను నీలాదియ్యాలని ఆయన రైతులకు సూచించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పి ఇచ్చిన హామీలను నెరవేర్చలని కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ సీనియర్ నాయకులు కురువ వీరేష్, మత్తాలి తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గంలోని కేటీదొడ్డి, ధరూర్ మండలాలలో వివిధ గ్రామంలోని వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటనే వ్యవసాయ మార్కెట్ యార్డ్‌చైర్మన్ కురువ హనుమంతు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ దౌలు, సాయి శ్యామ్ రెడ్డి, నాయ కులు శ్రీనివాస్ రెడ్డి ఉరుకుందు, మోహన్ గౌడ్, తాయప్ప , రాజప్ప, వీరన్న గౌడ్,రామకృష్ణ నాయుడు, భీమ రాయుడు, గోపి, టీచర్ గోవిందు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - మల్దకల్

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శేషంపల్లి గ్రామంలో ని ఆంజనేయ స్వామి దేవాలయంలో, మల్దకల్ ఎస్ ఎల్ వీ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ నూతన దంపతులకు అక్షింతలు వేసిశుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరవాయి కృష్ణారెడ్డి, అల్వాల రాజశేఖర్ రెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, పటేల్ శ్రీనివాసులు, శేషంపల్లి భగవంతు, సిక్కిల మల్దకల్, చిన్నకిష్టన్న, అయ్యప్ప, ధోని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాడుబడ్డ ఇండ్లను కూల్చండి



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని నీలిపల్లి గ్రామంలో పాడుబడ్డ ఇండ్లను కూల్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇండ్లు పాడుబడడంతో విషసర్పాలు సంచరిస్తున్నాయని, దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని నీలిపల్లి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ , తహసీల్దార్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ స్తులు కోరుతున్నారు. పాడుబడ్డ ఇండ్లలో చుట్టుముట్టు కొన్ని కుటుంబాలు నివసిస్తున్నాయని, పిల్లలు ఆడుకుంటూ ఆ ఇంటి చుట్టుముట్టు తిరిగితే కూడా ప్రమాదం పొంచి ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా పాడుబడ్డ ఇండ్లని కూల్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఐఎఫ్‌టీయూ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎంపీడీఓ చెన్నయ్య ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకురాలు ఇందువాసి భజరమ్మ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాలలో పరిశుభ్రంగా చూసు కోవడం జరుగుతుందని, అలాగే కార్మికులు అధికారులకు అన్ని విధాలుగా ఉపయోగపడుతున్నారని ,వారి సేవలను కొనియాడారు. పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ వర్కర్లకు ఈఎస్ఐ , పీఎఫ్ అమలు చేయాలని, అలాగే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ వర్కర్లకు నెల నెల జీతాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జగదీష్ , వెంకటన్న, తాయమ్మ , ఎల్లప్ప, సావిత్రి , యోహాను , మారిన కర్రెప్ప, యాకోబు , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు..

వసతులు కల్పిస్తాం : కలెక్టర్



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

జిల్లాలోని గద్వాల్ చీరలు, వ్యవసాయ, తదితర ఉత్పత్తుల ఎగుమతులని పెంచేందుకు అన్ని అవసరమైన వసతులు కల్పిస్తామని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా నుంచి ఎగుమతి ప్రోత్సాహాన్ని పెంపొం దించడంతో పాటు జిల్లాను ఎగుమతి హబ్‌గా మార్చేందుకు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. జిల్లా నుంచి ఎగుమతి అయ్యే ఉత్పత్తుల వివరాలను సంబంధిత అసోసియేషన్ల సహాయంతో సేకరించి, విశ్లేషించి, నివేదిక రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గద్వాల్ చీరలు, పత్తి, గ్రౌండ్ నట్,మామిడి, బియ్యం వంటి ఉత్పత్తులు పెద్ద ఎత్తున అవుతున్నాయని, వాటిని ఎగుమతికి అవకాశాలు పెంచాలని సూచించారు. ఎగుమతుల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అసోసియేషన్ ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హ్యాండ్లూమ్ తప్పనిసరిగా ఎగుమతి, దిగుమతి కోడ్ (%క్మీజుజ%) నమోదు చేసుకోవాలని, దేశంలో నిర్వహించే ప్రదర్శనల్లో పాల్గొని గద్వాల్ చీరలను ప్రాచుర్యంలోకి తేవాలని సూచించారు. జిల్లాలో ఒక సాధారణ సౌకర్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. బియ్యం మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా గుర్తించి వాటికి పరిష్కారం కనుగొనాలని అధికారులను ఆదేశించారు. ఇవన్నీ సమన్వయం చేసేందుకు పరిశ్రమల జనరల్ మేనేజర్‌ను నోడల్ అధికారిగా ఉండి, నిరంతరం అప్‌డేట్స్ ఇవ్వాలని, అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఉత్పత్తి పెంచడమే కాక, మార్కెటింగ్‌ను స్థానికంగా, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టీఎస్-ఐ పాస్ కింద పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ నిశితంగా పరిశీలించి సకాలంలో ఆమోదించాలని అన్నారు. టి-ప్రైడ్ కింద మహిళా లబ్ధిదారులు 45శాతం సబ్సిడీకి అర్హులు కాగా, పురుష లబ్ధిదారులు 35% సబ్సిడీని అందుకుంటారు. ఎస్టీ,ఎస్సీ కేటగిరీ అభ్యర్థులకు 25 యూనిట్ల సబ్సిడీ మంజూరికి ఆమోదించారు. ఈ సమావేశంలో ఈ కామర్స్ డిప్యూటీ డైరెక్టర్ సుధీన్ పాల్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామలింగేశ్వర్, ఏప్.ఐ.ఈ.ఓ కులకర్ణి, జాయింట్ డైరెక్టర్ సుజాత, సీపీఓ లక్ష్మణ్, ఎల్డియం అయ్యప్ప రెడ్డి, అగ్నిమాపక అధికారి అశోక్, చేనేత జౌళి సహాయ సంచాలకులు గోవిందయ్య, వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్, జిల్లా ట్రెజరీ అధికారి విజయ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కృష్ణ రెడ్డి, కాలుష్యనియంత్రణ మండలి ఇఇ సురేష్ బాబు, గ్రౌండ్ వాటర్ మోహన్, ఐ.పి.ఓ జి భాస్కర్ రెడ్డి హ్యాండ్లూమ్, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జములమ్మ బ్రహ్మోత్సవాలను నిర్వహించాలి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జములమ్మ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జములమ్మ బ్రహ్మోత్సవాలపై సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్ర వరి 4 నుంచి 12 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలు ఘన ంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అం దరూ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం దేవాలయానికి ఎక్కువ మంది వస్తారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశిం చారు. భద్రత ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ, ప్రోటోకాల్ ప్రకారంగా అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూసుకోవాలని, ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని ఈ.ఓను ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయానికి వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సమర్థవంతమైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఆలయ పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్, తాగునీటి సదుపా యాలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక బస్‌షెల్టర్ ఏర్పాటుకు ప్రజా ఆరోగ్య ఇంజినీర్ల సహాయంతో చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంపై దుకాణదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జములమ్మ బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా,పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీసుశాఖకు సూచించారు. ఎమర్జెన్సీ సేవలను అందు బాటులో ఉంచాలని, మెడికల్ క్యాంప్‌లను ఉత్సవ ప్రాంగ ణంలో ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. గద్వాల నుంచి ఎర్రవల్లి వరకు అదనపు ఆర్టీసీ బస్సులు నడపడంతో పాటు, ప్రత్యేక బస్ షెల్టర్ ఏర్పాటు చేసి, అక్కడ మాత్రమే డ్రైవర్లు బస్సులు పార్క్ చేయాలని, రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికా రులను ఆదేశించారు. ప్రధాన రహదారులపై ఉన్న వైన్ షాపుల కారణంగా ఏవైనా సంఘటనలు జరుగకుండా ఉండేందుకు డైవర్షన్ చేసి, అక్కడ బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశించారు. విద్యుత్ అంత రాయం లేకుండా చూడాలని, నీటి వద్ద ప్రమాదాలు జరగకుండా గజఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఫిబ్రవరి 4 నుంచి 12 వరకు జరిగే బ్రహ్మోత్సవాలు భక్తుల భాగస్వామ్యంతో గొప్పగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు, ఈ.ఓ పురేందర్, గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్ మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఎక్సైజ్ అధికారి వీరేశ లింగం, సీ.ఐ శ్రీను, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో ..

మద్యం సేవిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ



నవతెలంగాణ - గట్టు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గట్టు ఎస్ఐ కేటీ మల్లేష్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మండలంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలను హెచ్చరించారు. రోడ్ల వెంబడి బహిరంగ ప్రదేశాల్లో గ్రామాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో పాఠశాలలోని కొంతమంది మద్యం సేవిస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం తాను ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నిబంధనలకు వ్యతిరేకంగా ఆటోలో అత్యధిక సంఖ్యలో ప్రయా ణికులను ఎక్కించుకొని ప్రయాణం చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలను నడిపి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా బైక్‌పై వెళ్లేవారు హెల్మెట్ ధరించాలని సూచించారు .

చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన లోట తిమ్మప్ప అనారోగ్యంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ ఆసుపత్రిలో ఆయన్ని పరామర్శించి, ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరవాయి కృష్ణారెడ్డి, పటేల్ శ్రీనివాసులు, ధరూర్ రవి,ధోని ఆంజనేయులు, పాల్వాయి అయ్యప్ప తదితరులు ఉన్నారు..

రైతు భరోసా విడుదల చేయాలి : బీఆర్ఎస్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలోని అన్ని గ్రామాలలోని రైతులకు రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో తహసీల్దార్, అగ్రికల్చర్ కార్యాలయాల దగ్గర రైతులకు అవగాహన కల్పించే విదంగా పోస్టర్లను అంటించారు. అనంతరం రైతులను కలిసి రైతు భరోసాపై అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 594 మండలాలకు 12,769 గ్రామాలు ఉన్నా రైతు భరోసా మాత్రం మండలంలో ఒక గ్రామానికి మాత్రమే వేశారని మిగిలిన గ్రామాలకు వేయలేదన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో కేవలం 13 గ్రామాలకు మాత్రమే రైతు భరోసా వేశారని, మిగిలిన గ్రామాలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయలేదా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీలు 13 అంశాలు 420 హామీలను ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి 420 రోజులైనా ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయకుండా రైతు భరోసా పేరుపై రైతులను మోసం చేశారని, ఎక్కడికక్కడ తెలంగాణ రైతులు అధికారులను అధికార పార్టీ నాయకులను నిలదీయాలని రైతులకు సూచించారు. 2023 యాసంగిలో ఒక్కో ఎకరానికి రూ.2500, 2024 వానా కాలంలో ఒక్కో ఎకరానికి రూ.7500, 2024 యాసంగిలో ఒక్కో ఎకరానికి రూ.7500 మొత్తంగా ఒక్క ఎకరానికి రూ.17,500 తెలంగాణలోని ఒక్కో రైతుకు కాంగ్రెస్ పార్టీ బాకీ ఉందని తెలిపారు. రైతు భరోసా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని రైతులకు అవగాహన కల్పిస్తూ అవగాహన పత్రాలను తహసీల్దార్ ఆఫీస్, రైతు వేదిక , అగ్రికల్చర్ ఆఫీస్ వద్ద అంటించారు. స్థానిక ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, జిల్లాలోని అధికార కాంగ్రెస్ నాయకులు ఏగ్రామానికి వచ్చినా రైతులు నిలదీయాలని, భవిష్యత్‌లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, బింగిదొడ్డి మాత్తాళి, బజారీ, నీలిపల్లి నరసింహ, లక్ష్మన్న తిమ్మప్ప, మల్దకల్, పుర తిమ్మప్ప, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా చైతన్య దీపిక గద్దర్

• నడిగడ్డహక్కులపోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజా చైతన్య దీపిక గద్దర్ అని నడిగడ్డహక్కులపోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కులపోరాట సమితి జిల్లా కార్యాలయంలో ప్రజా యుద్దనౌక,ప్రజా గాయ కుడు గద్దర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ మాట్లాడుతూ గద్దర్ మెదక్ జిల్లాలోని తూ ప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ శేషయ్య దంపతులకు 1948లో దళిత కుటుంబంలో జన్మించి, విద్యాభ్యాసం నిజామాబాదు జిల్లా మహబూబ్ నగర్‌లో, ఇంజినీరింగ్ విద్య హైదరాబాద్‌లో పూర్తి చేసి,1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నాడని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో జనాన్ని జాగృతం చేసి, ప్రత్యేక రాష్ట్ర పోరాటం వైపు నడిపిం చడంలో గద్దర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. తన పాటలతో ప్రజల్లో ఉద్యమ జ్వాలను రగిలింపజేసి, తన పాటలతో కదం తొక్కుతూ పదం పాడితే, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం గద్దర్ సాంస్కృతిక ఉద్యమం అత్యంత కీలకమైనదని అన్నారు. తొలి,మలిదశ ఉద్య మంలో తారతమ్యం లేకు ండా ఆది నుంచి అహర్ని శలు పరితపించిన ప్రజాగాయకుడు, ప్రజాయుద్ధనౌక గద్దర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, మల్దకల్, ధరూర్ మండల అధ్యక్షులు విష్ణు, నెట్టెంపాడు గోవిందు, నాయకులు మీసాల కిష్టన్న, సర్వేశ్, రమేష్, అమరేశ్, చిన్న రాముడు, భూపతి నాయుడు, శాంతన్న, గోపాల్, నాగేష్, దొడ్డన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లో అఖిలపక్ష ఆధ్వర్యంలో గద్దర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కాళ్లకు గజ్జె కట్టి తన ఆటపాటలతో పేద ప్రజల గొంతుకై నిలిచిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని అన్నారు. గద్దర్ త్యాగాన్ని, పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకుంటువివిధ ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్, సీపీఐ(ఎం) నరసింహ, సీపీఐ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు జయమ్మ, బీఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, యం మధుసూదన్ ,బాబు, అడ్వకేట్, బహుజన రాజ్యసమితి జిల్లా అధ్యక్షులు వాల్మీకి, బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు కురువ పల్లయ్య, మైనార్టీస్ నాయకులు హతికుర్ రైమన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాగరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు. పీడీఎస్‌యూ నాయకులు హలీం భాషా. ఐ ఎఫ్ టీయూ కార్తీక్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు ప్రవీణ్ కుమార్, హనుమంతు, భీమన్న , టవర్ మక్బుల్, సీనియర్ సిటిజన్ ఫారం ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, శివ, రంగన్న , ఎల్యూర్, స్వామి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర కీలకం..
- జిల్లా పౌర సంబంధాల అధికారి

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి గళమెత్తిన ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రపంచం మొత్తం గర్వించదగ్గ కళాకారుడని జిల్లా పౌర సంబంధాల అధికారి మహమ్మద్ అరీఫుద్దీన్ అన్నారు. శుక్రవారం ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను వైయస్ఆర్ చౌరస్తా వద్ద రాష్ట్ర సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జిల్లాతెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా సాంస్కృ తిక సారథి కళాకారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల ఆట పాటలతో గద్దర్ స్వయంగా పాడిన పాటలు, ఆయన పై కళాకారులు రచించిన పాటలు పాడుతూ ప్రజల్లో గద్దర్ జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు రేలారే ప్రసాద్, రమాదేవి, స్వామి, కేశవులు, కృష్ణ, హజరత్, రాహుల్, భూపతి, కవిత, ప్రజా సంఘాల నాయకులు, అఖిల పక్ష కమిటీ నేతలు, ప్రజానాట్య మండలి కళాకారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఉమ్మడి మహబూబ్‌నగర్

శనివారం | ఫిబ్రవరి 1, 2025 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని గంట్రావుపల్లి గ్రామానికి చెందిన కదిరె బాలకిష్టమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతి మృతి చెందగా ఇట్టి విషయాని మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తెలిపారు. ఆయన వెంటనే స్పందించి గ్రామ మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్యకు ఆర్థిక సహాయం చేయవలసిందిగా తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి శుక్రవారం గ్రామ మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య అందజేశారు. కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లక్ష్మణరావు, కాంగ్రెస్ గ్రామ నాయకులు ప్రకాష్‌రావు , కార్యకర్తలు పాల్గొన్నారు.



చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని సంజీవ్ నగర్ లో నివాసం ఉంటున్న ఆరెపల్లి వెంకటన్న (64) మహబూబ్‌నగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ విషయంపై ఎస్ఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడి భార్య ఆరేపల్లి చంద్రకళ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తన భర్తకు కొంతకాలంగా పక్షవతం ఉండేదన్నారు. ఈనెల 25న నా భర్త దగ్గర నుండి రాత్రి పురుగుల మందు వాసన రావడంతో వెంబటి ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అనంతరం వనపర్తి ఆ తర్వాత నా కుమారుడు ప్రభుత్వ ఆసుపత్రి మహబూబ్‌నగర్ నందు చేర్పించారు. చికిత్స పొందుతుండగా 30 తేదీ రోజు రాత్రి ఆసుపత్రిలో మరణించినట్లు ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు.

వెల్దండలో గద్దర్ జయంతి



నవతెలంగాణ- వెల్దండ

ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి పురస్కరించుకుని వెందండ మండల కేంద్రంలో శుక్రవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా యుద్ధనౌక గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పీడిత ప్రజల కోసం చేసిన పోరాటాన్ని, ఉద్యమాన్ని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గద్దర్ అభిమానులు జంగిలి నిరంజన్, జంగిలి యాదగిరి, రాములు, తిరుపతి, సుదర్శన్, ఆనంద్,సుధాకర్, ప్రవీణ్, ప్రశాంత్, జగదీష్, రంగయ్య, కృష్ణయ్య, పవన్ , గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు కేశమల బిక్షపతి, జక్క గోపాల్, కోటేగారి శేఖర్, భోజయ్య. రజితక్క. వెంకటయ్య. సువర్ణ లు పాల్గొన్నారు.

మాజీ సర్పంచికి టాస్క్ సీఓఓ పరామర్శా

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని రాఘయిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సామ రామచంద్రయ్య గురువారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ సర్పంచ్ రామచంద్రయ్యను టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శుక్రవారం రాఘపల్లి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ప్రమాదంపై ఆరా తీశారు. కార్యక్రమంలో నాయకులు మెండే బాలయ్య, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కోడింగ్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

విద్యార్థులు కోడింగ్ పై నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేకతలను సద్వినియోగం చేసుకొని సాంకేతికపై పట్టు సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం గోపాల్పేట మండల కేంద్రంలోని బాలికల కేజీబీవీ లో డిసెంబర్ 6న ప్రారంభించిన టువంటి కోడింగ్ పాఠశాల తరగతి గదిని ఆయన సందర్శించారు. విద్యార్థులు కోడింగ్ ఏ విధంగా నేర్చుకుంటున్నారని ఆయన తనిఖీ చేసి, వారితో కొద్దిసేపు కోడింగ్, చాట్ జిపిటి పై క్లాసులను చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కోడింగ్ పాఠశాల ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని సాంకేతిక పై పట్టు సాధించాలని ఆయన అన్నారు. విద్యార్థులు ఇప్పటినుంచే సాంకేతిక పరిజ్ఞానంప పట్టు పెంచుకోవాలని, ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే ఈ లైవ్ స్ట్రీమింగ్ లో ట్రేట్యనర్లను అడిగి తెలుసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు అడిగినటువంటి సందేహాలను ఆయన నివృత్తి చేశారు ఈ కార్యక్రమంలో జిసిఈఓ సుబ్బలక్ష్మి, తహసీల్దార్ తిలక్ రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపల్,పాల్గొన్నారు.

టాస్క్ వైపు జనం చూపు

- టాస్క్ ద్వారా ప్రయోజకుల కండి
- టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యార్థులు నాలుగు గోడల మధ్య నేర్చుకున్నది పరిమితమే. డిగ్రీలు పీజీల చేసినంత మాత్రాన వారికి ఎలాంటి ఉపాధి అవకశాలు లభించవు. తీరా పట్టా ఉందని డాక్టరేట్ కూడా ఉందని ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకి వెళితే అక్కడ మా వృత్తి కి సంబంధించిన స్కిల్ మీలో లేదని తిప్పి పంపుతున్నారు. పరిశ్రమలే కాదు గుమస్తా పని మొదలుకొని హెూటల్ లో పనిచేయాలన్న స్కిల్ ఉండాలి. 25 సంవత్సరాలు పుస్తకము లో పొందుపరిచిన విజ్ఞానం తప్ప ఇతర



జ్ఞాపకాలలో ఆరితేరలేదు. చివరికి తల్లిదండ్రులు చేసే వ్యవసాయం లోనూ వీరికి ప్రావీణ్యత ఉండడం లేదు. వీరి జీవితం రెంటికి చెడ్డ రేవడి లాగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల నుండి యువకులను గట్టెక్కించ డానికి చేసిన ప్రయత్నమే స్కిల్ యూనివర్సిటీ. ఆ తర్వాత టాస్క్ ద్వారా నైపుణ్యాన్ని పెంపొంది ంచుకోవడానికి ప్రయత్ని ంచడం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యువతలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని ప్రయోజకులను చేయడానికి అడుగు వేసింది. అందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీకి ప్రారంభించింది. ఇందులో వివిధ కోర్సులను ప్రవేశపెడతారు. హెూటల్ మేనేజ్మెంట్ ఫార్మా కంపెనీ డిఫెన్స్ వంటి కోర్సులు ఉంటాయి. ఇప్పటివరకు ఉన్న చదువుల మాదిరిగానే స్కిల్యూ యూనివర్సిటీలో వృత్తి నైపుణ్య తరగతులను నిర్వహించి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు స్కిల్ యూనివర్సిటీ అనే మంచి ప్రయత్నం మొదలుపెట్టారు. టాస్క్ సీఓఓగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దానికి సంబంధించిన విధివిధానాలు రూపొందించి స్కిల్ డెవలప్మెంట్ పనులను మొదలుపెట్టారు. ముఖ్యంగా స్కిల్ సెంటర్లో ఏర్పాటు ద్వారా యువతలో దాగిఉన్న నైపుణ్యాన్ని గుర్తించి శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తారు. తద్వారా అవసరమైన కంపెనీలకు పంపిస్తారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం చేసే ప్రయత్నాన్ని స్వాగతిస్తున్నాం

రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం చేసే ప్రయత్నాన్ని స్వాగతిస్తున్నాం. ముఖ్యంగా ఇప్పటివరకు వారిలో దాగివున్న నైపుణ్యాన్ని ఎవరు బయటకు తీయలేదు. దీనివల్ల యువత కుటుంబాలు ఉపాధి లేక అప్పుల పాలయ్యారు. స్కిల్ యూనివర్సిటీ స్కిల్ సెంటర్లు టాస్క్ వల్ల యువతలో దాగి ఉన్న నైపుణ్యం వెలికి తీసి ప్రయోజకులుగా తయారుచేస్తే కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉంటారు. ఇలాంటి ప్రయత్నాలకు శ్రీకారం చుట్టడం రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తిలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రయత్నాలు ఫలించాలని కోరుకుంటున్నాం.

ఐల సదానందం గౌడ్,సీనియర్ లెక్చరర్ కల్వకుర్తి

ప్రతి వరకు యువతకు ఉద్యోగ నాడి దొరకక తిరగని పరిశ్రమలు లేవు. రాయని పోటీ పరీక్షలు లేవు. 25 సంవత్సరాలు కష్టపడి డిగ్రీ పీజీలు చదివి ఉద్యోగం. రాకపోతే కుటుంబాన్ని ఎలా పోషించాలి అన్న యువతకు నేడు టాస్క్ అండగా నిలుస్తోంది..వారం రోజుల క్రితం కల్వకుర్తి పట్టణంలో స్కిల్ సెంటర్ టాస్క్ ప్రయోజనం స్కిల్ యూనివర్సిటీ తదితర అంశా లపై జరిగిన చర్చలో మేధావులు డాక్టర్లు ఉపాధ్యాయులు అనేకమంది పాల్గొని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్కిల్ సెంటర్లు టాస్క్ వంటివి వస్తే యువతకు భరోసా కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

యవత నిస్తేజం కారాదు

యువత నిస్తేజం కారాదనే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ తెచ్చింది. ఆ తర్వాత టాస్క్ తో పాటు స్కిల్స్ సెంటర్ల ద్వారా యువత లో దాగివున్న నైపుణ్యతను వెతికి తీసే ప్రయత్నంలో ఉన్నాం. యువత ఉన్నత చదువులు చదివి కుటుంబాన్ని పోషించలేక భారంగా మారుతున్నారు. ఈ క్రమంలో మానసిక స్థితి బాగాలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందుకే మానసికంగా వారిని నైపుణ్యం కలిగిన వారిగా తయారుచేసి ప్రయోజకులను చేసి ఆయా రంగాలకు ఉపయోగపడేలా తయారు చేస్తున్నాం. తద్వారా యువత కుటుంబాన్ని పోషించుకోవడానికి వీలు కలుగుతుంది.

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

రెచ్చగొట్టే సందేశాలు పంపె వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ వనపర్తి రూరల్

సామాజిక మాధ్యమాలలో అవాస్తవమైన, దుష్ప్రచారమైన, రెచ్చగొట్టే సందేశాలు పంపినటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ చట్టాలకు, జాతీయ సమగ్రతకు, శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వాటిపై సామాజిక మాధ్యమాలలో షేర్ చేసినటువంటి వాటిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు.

న్యాయం జరిగే వరకు దీక్ష విరమించేది లేదు.

- కవిత అనే మహిళ ఆవేదన.

ఊరుకొండ : కొంతమంది తమ స్వార్థం కోసం తన భర్తను పావుగా వాడుకొని.. వ్యవసాయ భూమిని పట్టా చేసుకున్నారని.. తమకు ఎలాంటి డబ్బులు ఇవ్వకుండా తన భర్తకు మద్యం తాపీ అక్రమంగా పట్టా చేసుకున్నారని జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన ఎలుగొండ కవిత తమ గ్రామంలో రచ్చకట్ట వద్ద దీక్ష చేపట్టింది. శుక్రవారం ఊరుకొండ మండలం జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన ఎలుగొండ కవిత తనకు, తన పిల్లలకు న్యాయం చేయాలంటూ గ్రామంలోని రచ్చకట్ట వద్ద దీక్ష చేపట్టింది. గత ఆరు నెలల క్రితం త్రీవమైన అన్యాయం జరిగిందని.. జగబోయిన్‌పల్లి గ్రామానికి చెందిన ఎలుగొండ కలమ్మ భర్త సుధాకర్ రెడ్డి మరియు తమకు పక్క గ్రామమైన తలకొండపల్లి మండలం మాదాయిపల్లి ఆయిల్ శ్రీనివాస్ గౌడ్ కవిత భర్తకు మాయమాటలు చెప్పి.. ఆయన పేరు మీద ఉన్న ఎకరం భూమిని ఏమాత్రం డబ్బులు ఇవ్వకుండా, మాదాయిపల్లి గ్రామానికి చెందిన పెంటయ్య మాదిగకు పట్టజేయడం జరిగిందని.. ఇట్టి విషయం కృష్ణారెడ్డి భార్య అయిన కవితకు తెలియదని.. ఆమెకు తెలిసిన తర్వాత నా భర్తకు మందుతాపి అక్రమంగా నా భూమిని పట్టా చేసుకుంటారా అని సదరు వ్యక్తులను ప్రశ్నిస్తే వారు మరుసటి రోజు కవితకు చెందిన ఎకరం పత్తి చేను అర్ధరాత్రి



ట్రాక్టర్ నాగల్లతో దున్నించారు. ఇదేమి న్యాయమని గ్రామస్తులు కవిత నుండి 12 లక్షల రూపాయలు బలవంతంగా తీసుకొని పెంటయ్య ద్వారా కృష్ణారెడ్డి కూతురు పేరు మీద చేయడం జరిగింది. పై డబ్బులలో న్యాయంగా వారికి ఎంత రావాలో అంత తీసుకొని మిగతా డబ్బులను తిరిగి తనకు ఇవ్వాలని జగబోయిన్ పల్లి గ్రామ నడిబొడ్డున గత మూడు రోజులుగా ఎలుగొండ కవిత ధర్నా కార్యక్ర మాన్ని నిర్వహించింది. ఆమెకు అండగా ఉంటామని సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ డబ్బులు ఇచ్చే వరకు పోరాడు తామని భరోసా ఇచ్చారు. దీక్ష శిబిరాన్ని సందర్శించినవారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బీమని వీరస్వామి మాదిగ, కల్వకుర్తి తాలూకా బీసీ సబ్ ప్లాన్ అధ్యక్షులు మేకల రాజేందర్,తాలూకా జేఏసీ చైర్మన్ కానుగుల జంగయ్య, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ మాదిగ, బిజెపి సీనియర్ నాయకులు తాడెం చిన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లేష్, రవి, రాంరెడ్డి పల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు జగన్, ఉన్నారు.

ప్రజా గర్జన సభకు తెలంగాణ దండోరా మద్దతు.

- తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి బొల్లె విష్ణు మహారాజ్.

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తలపెట్టిన ఫిబ్రవరి 7న జరగబోయే సభకు తెలంగాణ దండోరా మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి బొల్లె విష్ణు మహారాజ్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బొల్లె విష్ణు మహారాజ్ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ అనేది చాలా సున్నితమైన అంశమని వర్గీకరణకు మద్దతుగా మాల సహెూదరులు కూడా సంఘీభాగం తెలపాలని ఆయన కోరారు. ఎస్సీ సామాజిక వర్గంలో 59వ కులాల్లో తో పాటు 60 వ కులం కూడా మాలలు ఉన్నారని వర్గీకరణ అనే అంశం మిగిలిన 58 కులాలకు కూడా వర్తింపచేయాలనేదే వర్గీకరణ ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు. దయచేసి ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 7న జరిగే ప్రజాగర్జన సభకు మాలలతో పాటు మాదిగ ఉప కులాలు అందరూ కలిసికట్టుగా ఉంటూ సంఘీభావంగా వర్గీకరణ అంశాన్ని పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ సభ యొక్క ముఖ్య ఉద్దేశం ఎవరినీ కించపరచడానికి కాదని మనతోపాటు మన కింది కులాల కూడా వర్గీకరణ ఫలాలు అందాలనే ఉద్దేశం తోనే ఈ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు.